
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శుక్రవారం | 28-3-2025 | పేజీలు: 6 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 22 సంచిక (Issue) : 86

శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం,తిథి: చతుర్దశి రా.7.56 తదుపరి అమావాస్య, నక్షత్రం: పూర్వాభాద్ర రా.10.09 తదుపరి ఉత్తరాభాద్ర, వర్జ్యం: తె. ఉ. 7.45, అమృతఘడియలు: మ.2.57-4.23, దుర్ముహూర్తం: ఉ.8.41-9.30, మ.12.44-1.33, రాహుకాలం: ఉ. 10.30-12.00, సూర్యోదయం: 6.16, సూర్యాస్తమయం: 6.24 | రాజమహేంద్రవరం సిటీ

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru


SAMSUNG
సరికొత్త
Galaxy A56 | A36 | A26 5G
Google
Add to your search
Cute knit essentials for the springtime
Awesome Intelligence
Best Face
Instant Slo-mo
Auto Trim
Circle to Search with Google
Awesome Intelligence
Now available in trendy colours
అద్భుతమైన ఆఫర్లు
8/256GB కోసం చెల్లించండి. పొందండి 12/256GB ₹3000 విలువ గల ఆఫర్
లేదా
₹3000 వరకు బ్యాంక్ క్యాష్ బాక్
HDFC BANK
SBI card
+
స్క్రీన్ ప్రొటెక్షన్ @ ₹2999 ₹999
Samsung Care+
+
18 నెలలు వరకు నో కాస్ట్ EMI**
Samsung Finance+
TVS CREDIT
samsung.com
Scan for an awesome experience.
Or WhatsApp "Galaxy A" to 9870 494949 to buy now at Samsung Exclusive Store
Cheil-25291/25

ఫార్మాసిస్టు పరిస్థితి
విషమం
నిందితుడిని అరెస్టు
చేసిన పోలీసులు 3

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

దొమ్మేరులో
దారుణ హత్య
ఆ చివరి కాల్ ఆధారంగా
కేసు దర్యాప్తు 4

శుక్రవారం | 28-3-2025
Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru
రాజమహేంద్రవరం సిటీ

అక్షర.. లక్షలు!

'ఆంధ్రజ్యోతి' పాఠకాభిమానం

ఒక్కటా రెండా ఏకంగా గత 23 ఏళ్లుగా నిరాటంకంగా 'ఆంధ్రజ్యోతి' ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రజా సమస్యలపై మా అక్షరం మీ ఆయుధం అంటూ పోరాడడమే కాదు.. పాఠకులకు ఆనందం పంచుతోంది.. వారి ఆదరణ చూరగొంటోంది.. పత్రికకు, పాఠకులకు మధ్య ఉన్న అనుబంధాన్ని పదిలం చేసుకుంటోంది. అక్షరాలా లక్షలాది రూపాయల బహుమతులు.. కాదు కాదు.. ఏకంగా కోటి విలువైన బహుమతులను తమ అభిమాన పాఠకులకు అందిస్తోంది. దీనిలో భాగంగా ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ కార్ అండ్ బైక్ రేస్ పేరుతో ఆంధ్రజ్యోతి లక్కీడ్రా కార్యక్రమాన్ని చేపట్టింది. నాలుగు నెలలపాటు కూపన్లు ప్రచురించి, పాఠకుల నుంచి అందుకున్న ఆ కూపన్లను లక్కీడ్రాగా గురువారం రాజమహేంద్రవరం జిల్లా కార్యాలయంలో నిర్వహించింది. జిల్లా నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేసింది. మొదటి మూడు స్థానాలు కోనసీమ పాఠకులనే వరించగా.. ఇక జిల్లాలో 100మందిని కన్సోలేషన్ బహుమతులకు ఎంపిక చేసింది.. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు. విజేతలైన పాఠకులకు బ్రాంచి మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు ఫోన్‌లో సమాచారం అందించారు.


కూపన్ తీస్తున్న ఎస్పీ

4లో



ఆంధ్రజ్యోతి అదృష్టవంతుల ఎంపిక ఇలా : ఉమ్మడి జిల్లా యూనిట్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా తీసి తొలి ముగ్గురు విజేతలను ప్రకటిస్తున్న ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు, ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్, సర్క్యులేషన్ మేనేజర్ గోపాలకృష్ణ, యాడ్స్ మేనేజర్ కృష్ణారావు, స్టాఫ్ రిపోర్టర్లు సత్యనారాయణ, రమేష్

కూపన్ తీస్తున్న ఎమ్మెల్యే

ప్రథమ బహుమతి : బైక్
విజేత : టీఎస్‌వీఎస్.సూర్యనారాయణమూర్తి, మందపల్లి
ద్వితీయ బహుమతి : ఫ్రిడ్జ్
విజేత : అడబాల సత్యనారాయణ, శృంగవరప్పాడు
తృతీయ బహుమతి : టీవీ
విజేత : ములస అప్పలరాజు, రామచంద్రపురం

నాకు లక్ తగిలింది!



మా అమ్మాయికి జన్మించే బిడ్డ అదృష్టం ఇది. ఎందుకంటే మేం మా అమ్మాయికి సీమంతం చేస్తుండగా నాకు ఫోన్ వచ్చింది.. ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో జిల్లా ప్రథమ బహుమతి గెలుచుకున్నారని.. ఆనందం వేసింది.. చాలా ఏళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిని .. ప్రతి ఏడాది డ్రా కోసం ఎదురు చూస్తుంటా.. ఈ ఏడాది ఆ లక్ నాకు తగిలింది.

- సూర్యనారాయణమూర్తి, మందపల్లి, కోనసీమ

తెలుగు భాషను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి



తెలుగు భాషను 'ఆంధ్రజ్యోతి' పత్రిక కాపాడుతోంది. ఎన్నో దేశాలు మాతృభాషను బతికించుకునేందుకు కృషి చేస్తున్నాయి. తెలుగు భాషకు ప్రాధాన్యత ఇస్తున్న ఆంధ్రజ్యోతితో నాకెంతో అనుబంధం ఉంది. ఈ రోజు నన్ను లక్కీడ్రాకు గెస్ట్‌గా పిలవడం ఆనందంగా ఉంది. నేను చదువుకునే రోజుల్లో ఆంధ్రజ్యోతి పత్రిక చదివిన ఘటనలు కళ్లెదుట కదలాడుతున్నాయి.

- నరసింహకిశోర్, ఎస్పీ, తూర్పుగోదావరి జిల్లా

నిజాన్ని నిర్భయంగా రాసేది ఆంధ్రజ్యోతి



నాకు దిక్సూచి ఆంధ్రజ్యోతి.. నా నియోజకవర్గంలో ఆంధ్రజ్యోతి జిల్లా కార్యాలయం ఉండడం ఆనందంగా ఉంది. సమాజ స్థాపనలో ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయం. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడంలోనూ, ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అనిర్వచనీయమైంది.. నిజాన్ని నిర్భయంగా రాయగలిగింది ఆంధ్రజ్యోతి పత్రిక మాత్రమే.

- బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం



పోస్టర్ విడుదల చేస్తున్న (క్రియేటివిటీ అండ్ కల్చరల్) కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి

4న అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు రోడ్డు మార్గంలో ఏప్రిల్ 4వ తేదీన అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శనకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి (క్రియేటివిటీ అండ్ కల్చర్) కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తెలిపారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కళలకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిత్రకళా వీధి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఇప్పటికే 500 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా వచ్చే నిధులతో రాజమహేంద్రవరంలోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కల్చరల్ డైరెక్టర్ ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రదర్శనలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు 'అమరావతిఫెస్టివల్.కామ్' ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరించారు.

1 నుంచి ప్రభుత్వ పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) :రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి కార్యాచరణ అమలు చేయనున్నామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో గురువారం నిర్వహించిన యూటీఎఫ్ ఆఫీస్‌బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకూ టీచర్లు ఆయా పాఠశాలల ఆవాసప్రాంతాల్లో ఎన్‌రోల్‌మెంట్ క్యాంపు నిర్వహించాలన్నారు. ఊరిబడిని నిలబెట్టేందుకు ఉపాధ్యాయులంతా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎం.షరీఫ్, ఉపాధ్యక్షురాలు విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, జిల్లా కోశాధికారి ఈవీవీఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో జిల్లా కార్యవర్గం

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ (ఫ్యాప్టో) జిల్లా నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. రాజమహేంద్రవరంలోని ఎన్‌జీవో హోంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా జేడీఐజే డానియల్ బాబు (ఎస్టీయూ), ప్రధాన కార్యదర్శిగా పి.జయకర్ (యూటీఎఫ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పి.శేషబ్రహ్మం (డీటీఎఫ్), వి.రవికుమార్ (బీటీఏ), కార్యదర్శులుగా డి.దుర్గారావు (ఏపీటీఎఫ్ 257), కె.డేవిడ్ లివింగ్‌స్టన్ (ఏపీటీఎఫ్ 1938), హెడ్మాస్టర్ల సంఘం నుంచి కేవీ రమణరావు ఎన్నికయ్యారు. ఫ్యాప్టో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు కె.నరహరి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

పల్లె పోరు!

జిల్లాలో వేడెక్కిన పల్లె రాజకీయం


ఎంపీపీ సుమను అభినందిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి మనోజ్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమిల్లిరామకృష్ణారెడ్డి

- హోరాహోరీగా ఉప ఎన్నిక
- బిక్కవోలు ఎంపీపీ బీజేపీ వశం
- అభ్యర్థిని ప్రకటించి తప్పుకున్న వైసీపీ
- 11 చోట్ల ఉపసర్పంచ్‌లకు పోటీ
- మూడు చోట్ల మాత్రమే ఏకగ్రీవం
- మిగిలిన చోట్లా పోటాపోటీ
- ఉండ్రాజవరం ఎన్నిక వాయిదా
- కోఆప్షన్ పదవులదీ ఇదే తీరు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో రాజకీయం వేడెక్కింది.. గురువారం జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు నువ్వా నేనా అంటూ తలపడ్డారు.ఎక్కడ చూసినా కూటమి పైచేయి సాధించింది. నాడు వైసీపీ పంచన ఉన్న గ్రామస్థాయి నాయకులంతా కూటమి పంచన చేరారు. గెలుపునకు పాటుపడ్డారు. రాష్ట్రంలో తొలిసారి బీజేపీకి బిక్కవోలు ఎంపీపీ పదవి దక్కింది. వైసీపీ నుంచి కూటమి తరపున బీజేపీ ఈ స్థానాన్ని కైవసం చేసు కుంది. నాలుగేళ్లకు ముందు బిక్కవోలు ఎంపీపీ పదవి వైసీపీకి దక్కింది. గత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించడంతో పాటు, వైసీపీ అడ్రస్ గల్లంతైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వివిధ కారణాల వల్ల ఖాళీ అయిన పదవులు కూటమికి అనుకూలంగా మారుతున్నాయి. బిక్కవోలు ఎంపీపీ పదవి బీజేపీకి రాగా ఉపసర్పంచ్ ఎన్నికలు మాత్రం పార్టీలక తీతంగా జరిగాయి.పైగా ఈ పంచాయతీ పాలకవర్గాల గడువు కేవలం కొన్ని నెలలు మాత్రమే ఉండడంతో కూటమి వీటిపై దృష్టిపెట్టలేదు. బిక్కవోలు ఎంపీపీగా తేతలి సుమ ఎన్నిక య్యారు. ఆమె గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఎంపీటీసీ అయ్యారు. తర్వాత ఆమె బీజేపీ లోకి మారడంతో ప్రస్తుతం బీజేపీ తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేయగా 10 మంది ఎంపీటీసీలు మద్దతు ఇచ్చారు. వైసీపీ అభ్యర్థిని ప్రకటించి కూడా ఎన్నికలలో పాల్గొనకపోవడం గమనార్హం. రంగంపేట మండల కోఆప్షన్ సభ్యుడిగా సిద్దెల వంశీధర్ ఎన్నికయ్యారు. జిల్లాలో 12 మంది ఉపసర్పంచ్ పదవులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగా, ఉండ్రాజవరం ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. ఉండ్రాజవరం పంచాయతీ వార్డు సభ్యుడు మృతి కారణంగా వాయిదా వేశారు. గోకవరం మండలం మల్లేశ్వరం ఉప సర్పంచ్‌గా లంక ప్రసన్న, కొవ్వూరు మండలం పెనకనమెట్ట ఉపసర్పంచ్‌గా కొడమంచిలి వెంకట్రావు,రాజానగరం మండలం పాతతుంగపాడు ఉపసర్పంచ్‌గా పోటి ప్రభావతి, గోపాలపురం మండలం కొవ్వూరుపాడు ఉప సర్పంచ్‌గా జనపాటి నాగమణి, వెంకటాయ పాలెం ఉపసర్పంచ్‌గా వి.అమరప్రసాదరెడ్డి, తాళ్లపూడి మండలం తాడిపూడి ఉప సర్పంచ్‌గా పిట్టా తమ్మారావు, అనపర్తి మండలం లక్ష్మీనరసింహాపురం ఉపసర్పంచ్‌గా శీలం శ్రీనివాస్, రంగంపేట మండలం మర్రిపూడి ఉప సర్పంచ్‌గా నూకతట్టు అప్పాయమ్మ, కడియం మండలం మురమండ ఉప సర్పంచ్‌గా యర్రంశెట్టి వీరబాబు, సీతానగరం మండలం మునికూడలి ఉప సర్పంచ్‌గా అనిమెల్లి సత్యవేణి ఎన్నికయ్యారు.వీరిలో మర్రిపూడి, మురమండ,మునికూడలి ఉపసర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉప ఎన్నికల నేపథ్యంలో పల్లె రాజకీయం మారిపోయింది.

బిక్కవోలు మండల పరిషత్‌లో బీజేపీ పాగా

అనపర్తి/బిక్కవోలు,మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : బిక్కవోలు ఎంపీపీగా తొస్సిపూడి ఎంపీటీసీ తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికకు పంచాయతీ రాజ్ డీఈ కర్రి అచ్యుతరామారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఎన్నికలకు 10 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరుకాగా వీరిలో తొస్సిపూడి ఎంపీటీసీ తేతలి సుమ ఎంపీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్ గడువు ముగిసే సరికి ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో సుమ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. గత ఎన్నికల్లో బిక్కవోలు మండలంలోని 20 ఎంపీటీసీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకోగా కొమరిపాలెం ఎంపీటీసీ కొవ్వూరి జ్యోతిర్మయి ఎంపీపీగా ఎన్నికయ్యారు.గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలు కావడంతో ఆమె తన ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. దీంతో బిక్కవోలు ఎంపీపీ పదవికి ఎన్నికలు నిర్వహించారు.గతంలో కొంత మంది ఎంపీటీసీలు కూటమి పంచన చేరగా.. గురువారం మరో ఏడుగురు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరిని పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో తేతలి సుమ(తొస్సిపూడి), జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండాపు శాంతిశ్రీలక్ష్మి(బిక్కవోలు), కొర్ల చక్రరావు (మెళ్లూరు), పోలినాటి సువర్ణలత(ఇళ్లపల్లి), బండారు శివ (ఊలపల్లి) ఉన్నారు. ఈ ఎన్నికలకు వైసీపీ తమ అభ్యర్థిని ప్రకటించుకున్నప్పటికీ ఎన్నికలకు దూరంగా ఉన్నారు.దీంతో బీజేపీ అభ్యర్థి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం ఎన్నికల అధికారి అచ్యుతరామారెడ్డి నూతన అధ్యక్షురాలు సుమతో ప్రమాణం చేయించారు.సుమను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర,కూటమి నాయకులు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చిట్టిబాబు చౌదరి, పల్లె శ్రీనివాసరెడ్డి,ఆళ్ళ గోవిందు, నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి అభినందించారు.


పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



2027కే పోలవరం

ప్రాజెక్టు సందర్శనలో సీఎం చంద్రబాబు

రాజమహేంద్రవరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : పోలవరం పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులను గురువారం సందర్శించి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ప్రాజెక్టు నుంచి నీళ్లొదిలే లోపే పునరావాసం పూర్తి చేస్తామన్నారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసి నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వం మీదన్నారు. పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడానికి అవసరమైన సిబ్బందిని కూడా ఇస్తామని చెప్పారు. 2014 ముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని,2014లో తాము అధికారంలోకి రాగానే 4,311 కోట్లు పరిహారం చెల్లించినట్టు చెప్పారు. మొత్తం రూ.829 కోట్లు నిర్వాసితుల అక్కౌంట్లలో జమ చేశామన్నారు. పరిహారం రూ.10 లక్షలు ఇస్తానని చెప్పిన జగన్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, వరదల సమయంలో కూడా బాధితులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020నాటికే ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు.వైసీపీ నిర్లక్ష్యం వల్ల ఖర్చు బాగా పెరిగిపో యిందన్నారు.రూ.400 కోట్లతో తాము డయా ఫ్రంవాల్ నిర్మిస్తే, వైసీపి నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని చెప్పారు. ఇవాళ మళ్లీ రూ. 990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నామన్నారు. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని, విచారణ జరిపించి, అర్హులందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. పునరావాసంతో పాటు మీ ఆదాయమార్గాలు, జీవన ప్రమాణాలు పెరిగే చర్యలు తీసుకుంటామన్నారు.ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75వేలు అదనంగా అందిస్తామన్నారు. అంతకు ముందు డయాఫ్రంవాల్ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు ముందు ఘన స్వాగతం లభించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. సీఎం కూడా అందరినీ పలకరిస్తూ ముందుకు వెళ్లారు. పోలవరం నిర్వాసితులు, ఇతరులు సీఎంకు వినతి పత్రాలు ఇచ్చారు.అనేకమంది జై బాబు జైజై బాబు అంటూ నినాదాలు చేశారు. ఆయన వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, కె.పార్థసారథి,ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ,బత్తుల బలరామకృష్ణ,జ్యోతుల నెహ్రూ, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి ఉన్నారు.


పురుషోత్తపట్నం మంచినీటి పథకం కార్మికులతో సమీక్షిస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే బత్తుల

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడండి

సత్యసాయి పథకం కార్మికులతో సమీక్షించిన మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ,మార్చి 27 (ఆంధ్రజ్యోతి):వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.రాజమహేంద్రవరం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో గురువారం పురుషోత్తపట్నం శ్రీసత్యసాయి మంచినీటి పథకం యూనియన్ ఉద్యోగులతో మాట్లాడారు. సత్యసాయి మంచినీటి పథకం కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ విషయమై సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.చిత్తశుద్ధి ఉండడం వల్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సొంత నిధులతో కార్మికులకు రెండు నెలల జీతం చెల్లించారన్నారు. త్వరలోనే మీకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా,పీఎఫ్ చెల్లింపు సమస్య కూడా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి, జేసీ చిన్నరాముడు,ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.


నందమూరు గ్రామంలో పంటకోత ప్రయోగం

ఎకరాకు 57 బస్తాల దిగుబడి

ఆశాజనకంగా రబీ పంట.. పంట కోత ప్రయోగంలో వెల్లడి


కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రబీ పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని జిల్లా గణాంకశాఖ జాయింటు డైరెక్టర్ ఎల్.అప్పలకొండ తెలిపారు. మండలంలోని నందమూరు గ్రామంలోని రైతు గన్నమని సురేష్ వ్యవసాయ క్షేత్రం సర్వే నంబరు 86/2, పంట రకం పిఆర్ - 126లో వ్యవసాయాధికారి ఎ.గంగాధర్ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం గురువారం నిర్వహించారు. జిల్లా గణాంకశాఖ జేడీ ఎల్.అప్పలకొండ, ఉప గణాంక అధికారి జె.సూర్యనారాయణ, కొవ్వూరు సహాయ గణాంక అధికారి బి.నీలిమ పాల్గొన్నారు.55 మీటర్ల విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 26.600 కిలో గ్రాముల దిగుబడి రావడం జరిగిందన్నారు. ఈ లెక్కన ఎకరం పంటకు సుమారుగా 57 బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేశారు.ఈ పంటకోత ప్రయోగంలో వ్యవసాయ విస్తర్ణాధికారి ఎన్. శ్రీని వాస్, గ్రామ ఉద్యాన సహాయకులు టి.శేషమని, ఎస్‌బీఐ బీమా అధికారి టి.రాజు, రైతులు శ్రీను, మణికంఠ పాల్గొన్నారు.



కోటసత్తెమ్మ ఆదాయం రూ.30.86 లక్షలు

నిడదవోలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : తిమ్మరాజుపాలెం కోట సత్తెమ్మ ఆలయ హుండీలను గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో లెక్కించారు. సుమారు 120 రోజులకు రూ.28.86 లక్షల ఆదాయం రాగా అన్నదాన హుండీ ద్వారా రూ. 1,99,937లు మొత్తం రూ.30.86 లక్షల ఆదాయం లభించినట్టు దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు. బంగారం 19 గ్రాముల 500 మిల్లీలు, వెండి 260 గ్రాములు లభించినట్టు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ పర్యవేక్షణాధికారి బీఎల్.నరసింహారావు,ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ దేవులపల్లి రవిశంకర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ సమస్య ఏదైనా.. ఇక్కడే పరిష్కారం



కాకినాడలోని ఆధార్ సెంటర్



- అప్పట్లో హైదరాబాద్.. ఇప్పుడు రాష్ట్రంలో మూడుచోట్ల సెంటర్లు
- విజయవాడ, విశాఖపట్నంతోపాటు కాకినాడలో ఏర్పాటు
- స్థానిక సెంటర్లలో మార్పులు జరగని వాటికి ఇక్కడ పరిష్కారం
- రోజుకు 500మందికి అప్లోడ్ చేయగల సామర్థ్యం
- ఆదివారం కూడా పనిదినమే

ఆంధ్రజ్యోతి/కార్పొరేషన్(కాకినాడ)

ప్రభుత్వ పథకం కావాలన్నా.. బ్యాంక్ అకౌంట్ కావాలన్నా.. లోన్ కావాలన్నా.. ఆధార్.. ఆధార్.. ఆధార్.. ఇలా ఏ పని జరగాలన్నా.. ఆధార్ కార్డే ఆధారం. ఇది ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. ఇలాంటి ఆధార్ కార్డులో ఎలాంటి తప్పు లేకుండా చూసుకోవాలి. ఆధార్‌లో స్వల్ప మార్పులకు స్థానిక ఆధార్‌సెంటర్లలో చేసుకునే అవకాశం ఉంది. కానీ, పెద్దస్థాయిలో తప్పులు ఉంటే మార్పు చేసుకోవడానికి ఒకప్పుడు హైదరాబాద్ వెళ్లాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు కాకినాడలో అందుబాటులోకి వచ్చింది. మన రాష్ట్రంలో ఉన్న మూడు ఆధార్ సెంటర్లలో ఇక్కడే ఒకటి ఉండడం విశేషం.

యుఐడీఏఐ ద్వారా అప్‌డేట్

ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మారాలన్నా, చిరునామా మార్చుకోవాలన్నా ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి. ఆధార్‌కార్డులో మీ సమాచారం ఎప్పటికప్పు డు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ(యుఐడీఏఐ) ప్రోత్సాహం కల్పిస్తూనే ఉంది. ఆధార్‌కార్డులు సాధారణంగా చాలామంది అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తుంది. పేరు తప్పు ఉండడమో, చిరునామా తప్పుగా ఉండడం లేదా అప్‌డేట్ చేసుకోవాల్సి రావడం.. పుట్టిన తేదీ మార్పు చేయాల్సి ఉండడం, ఫొటో, ఫోన్ నెంబరు అప్‌డేట్ చేయించుకుంటారు. ఆధార్‌కార్డు తప్పనిసరి అయిపోయింది. గుర్తింపు కార్డు దగ్గర నుంచి బ్యాంక్ అకౌంట్ కావాలన్నా,పాన్‌కార్డు కోసమైనా ఇంకా ప్రభుత్వ పథకాల ప్రయోజనాల కోసమైనా ఆధార్‌కార్డు ఉండాలి. అందులో సరైన వివరాలు ఉండాలి. మరీ ముఖ్యంగా ఆధార్‌కార్డు తీసుకుని పదేళ్లు గడిస్తే తప్పకుండా అప్‌డేట్ చేసుకోవడానికి బయోమెట్రిక్ వంటి వివరాలు అప్‌డేట్ చేసుకోవడం మంచిది. ఆధార్ డాక్యుమెంట్లు అన్నీ అప్‌టు డేట్ ఉండాలి. ఆధార్ సెంటర్‌లో అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తే మాత్రం ఇక్కడ అప్లికేషన్ చార్జి పేరిట రూ.50పైకిగా వసూలు చేస్తారు.

ఆధార్ సేవల చార్జీలు.. ఇలా..

ఆధార్ నమోదు, తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్ వయస్సు ఐదు నుంచి ఏడు, 15 నుంచి 17 వయస్సు వారికి పూర్తిగా ఉచితం. ఆధార్ డౌన్‌లోడ్ అండ్ ప్రింట్ రూ.30 మాత్రమే. డెమోగ్రాఫిక్ అప్‌డేట్, డాక్యుమెంట్ అప్లోడ్‌కి రూ.50 మాత్రమే. బయోమెట్రిక్ అప్‌డేట్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌తో లేక కేవలం బయోమెట్రిక్ అప్‌డేట్‌కి రూ.100 మాత్రమే. ఇంటివద్ద ఆధార్ ఎనరోల్‌మెంట్, అప్‌డేట్ కోసం రూ.700 అదనంగా ప్రతీ వ్యక్తికి రూ.350 చార్జి చేస్తారు.

ఆదివారం కూడా పనివేళలే..

ప్రతిరోజూ ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పనిచేయడంతోపాటు ఆదివారం కూడా పని వేళలే. ఇక్కడ మేనేజర్‌తోపాటు 20మంది సిబ్బంది పనిచేస్తారు.

ఇప్పుడు కాకినాడలోనే..

జిల్లాలో ఆధార్ అప్‌డేట్స్ కోసం ఏర్పాటు చేసిన సెంటర్లలో పరిష్కారం కాని సమస్యలు తలెత్తితే హైదరాబాద్ వెళ్లక తప్పేది కాదు. అక్కడ మాత్రమే సమస్య పరిష్కరించేవారు. కానీ ఇప్పుడు మన కాకినాడలోను ఆ సెంటర్ ను పెట్టారు. యూఐడీఏఐ ఆధ్వర్యంలో దేశం మొత్తం మీద 80 ఆధార్ సెంటర్లు ఉంటే మన రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్నం తర్వాత మ న కాకినాడలోనే బాలత్రిపురసుందరి దేవాలయం ఎదురుగా ఏర్పాటు చేశారు. దీంతో ఆధార్ అప్‌డేట్స్‌లో ఎలాంటి సమస్య వచ్చినా హైదరాబాద్ వెళ్లాల్సిన పని లేకుండా ఇక్క డే పరిష్కరిస్తున్నారు. రోజుకు 500 ఆధార్ అప్‌డేట్స్ చేయగల కెపాసిటీ ఈ సెంటర్‌కి ఉంది. రోజుకి 400 నుంచి 500మంది ఆధార్ అప్‌డేట్స్ కోసం వస్తుంటారు. ఈ ఆధార్ సెంటర్‌లో అధికసంఖ్యలో కౌంటర్లు ఉండడంతోపాటు శిక్షణ పొందిన సిబ్బంది ఉండడంతో సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తారు. 18ఏళ్లు దాటిన వారికి కొత్త ఆధార్ కావాలన్నా, ఎన్ఆర్ఐలకు కొత్త ఆధార్ కార్డు కావాలన్నా, ఫారిన్ సిటిజన్లకు ఆధార్ కోసం ఇక్కడ మాత్రమే ఆధార్ అవుతుంది. వృద్ధులు, దివ్యాంగులకు వీల్‌చైర్ సౌకర్యంతోపాటు లిఫ్ట్ సౌకర్యం కూడా ఉంది. ఈ సెంటర్‌కి తగిన ప్రాచుర్యం లేకపోవడంతో ఇంకా ఆధార్ సమస్యల కోసం జిల్లావాసులు రకరకాల ఆధార్ సెంటర్లు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

ఇక్కడే పరిష్కరిస్తున్నాం..

ఈ ఆధార్ సెంటర్ కోసం చాలా మందికి తెలియక ఆధార్ అప్‌డేట్స్‌లోని సమస్యల కోసం ఎక్కడెక్కడికో తిరుగుతున్నారు. హైదరాబాద్ కూడా వెళ్లాల్సిన పని లేకుండా అన్ని సమస్యలు ఇక్కడే పరిష్కరిస్తాం. ప్రతిఒక్కరూ మీ ఆధార్ సెంటర్‌ని సద్వినియోగం చేసుకోవాలి.

-కె.శ్రీనివాస్ వర్మ, ఆధార్ సెంటర్ మేనేజర్, కాకినాడ

వాడపల్లి వెంకన్న హుండీల ఆదాయం రూ.1.23 కోట్లు



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల్లో వచ్చిన కానుకులను లెక్కిస్తున్న దృశ్యం

10 గ్రాముల బంగారం,1.925 గ్రాముల వెండి లభ్యం

ఆత్రేయపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీలను దేవదాయ శాఖ పర్యవేక్షణాధికారులు టీవీఎస్ఆర్ ప్రసాద్, బి.కిరణ్, బి.నరేంద్ర కుమార్ పర్యవేక్షణలో గురువారం తెరిచి లెక్కించారు. 31 రోజులకు ప్రధాన హుండీల ద్వారా రూ.96,99,132, అన్నప్రసాద హుండీల ద్వారా రూ.23,27,304... మొత్తం రూ.1,23,25,672 ఆదాయం లభించినట్టు ఆలయ ఉప కమిషనరు, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. బంగారం 10 గ్రాములు, వెండి 1.925 గ్రాములు, పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు 20 లభించాయి. క్షేత్ర పాలకుడు విశ్వేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2,99,236 లభించింది. లెక్కింపులో గ్రామస్థులు, బ్యాంకు సిబ్బంది, శ్రీవారి సేవకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డెల్టా కాలువలకు 10,700 క్యూసెక్కుల

నీరు విడుదల

ధవళేశ్వరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాటన్ బ్యారేజ్ నుంచి డెల్టా కాలువకు 10,700 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. 83 డ్యూటీలో తూర్పు డెల్టాకు 3,200 క్యూసెక్కులు, మధ్య డెల్టాకు 86 డ్యూటీలో 2వేల క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 84 డ్యూటీలో 5,500 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. గురువారం గోదావరిలో నీటి లభ్యత 10,468 క్యూసెక్కులు ఉండగా ధవళేశ్వరం వద్ద నీటి మట్టం 9.50 అడుగులు నమోదైంది.

దేశ ప్రయోజనాలు, విదేశీ సందర్శకుల రక్షణకు

నూతన ఇమిగ్రేషన్ బిల్లు దోహదం

కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్



కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 27 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రయోజనాలను కాపాడడంతో పాటు విదేశీ సందర్శకుల రక్షణకు నూతన ఇమిగ్రేషన్ బిల్లు-2025 దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇమిగ్రేషన్, ఫారినర్స్ బిల్లు-2025పై జరిగిన లోక్‌సభలో గురువారం చర్చలో ఆయన మాట్లారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో నేడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు సాంస్కృతిక, ఆధ్యాత్మిక, ఆర్థిక అవసరాలకు నిలయంగా మారిందన్నారు. నూతన చట్టం ద్వారా దేశ భద్రత, నియంత్రణకు ప్రాధాన్యత ఇస్తూనే చట్టబద్ధమైన సందర్శకులకు భారంగా మారకూడదన్నారు. 2011 నుంచి భారత్‌కు వచ్చే విదేశీ విద్యార్థుల సంఖ్య దాదాపు 340 శాతం పెరిగిందన్నారు. క్లాజ్-9 ద్వారా మన దేశంలోని విద్యా సంస్థల్లో చేరే విదేశీ విద్యార్థుల సమాచారాన్ని తప్పనిసరిగా కేంద్రానికి అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. చట్టంలో ముఖ్యమైన క్లాజ్-5 ద్వారా దేశవ్యాప్తంగా జిల్లా ప్రధాన కార్యాలయాల్లో 108 ఇమిగ్రేషన్ చెక్‌పోస్టులు, 700 పైగా విదేశీయులు రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయన్నారు.

భక్తుల కొంగు బంగారం కాండ్రకోట నూకాలమ్మ

నేటి నుంచి 45 రోజులు జాతర మహోత్సవాలు... భక్తులకు ఏర్పాట్లలో నిమగ్నమైన ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులు



పెద్దాపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల కొంగు బంగారం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, దేవదాయ శాఖ, పోలీసు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ నెల 28 నుంచి ఏప్రిల్ 11 వరకు సుమారు 45 రోజుల పాటు జాతర మహోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి సౌజన్య తెలిపారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు, ఎస్‌డీపీవో శ్రీహరిరాజు పర్యవేక్షణలో ఎస్ఐ వి.మౌనిక, పోలీసు సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో బారికేడ్లు ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలతో చంటి పిల్లలకు పాలు, మజ్జిగ, మంచి నీరు సరఫరా చేయనున్నారు. యాత్రికుల కోసం ప్రత్యేక రవాణా సదుపాయాలు కల్పించారు. ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో పాటు పలువురు పలువురు ప్రముఖులు హాజరవుతారని ఈవో తెలిపారు. ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జాతర రోజున మ్యూజికల్ బ్యాండ్, కళ్లు మిరుమిట్లు గొలిపే బాణసంచా ఏర్పాటు చేశారు. అమ్మవారికి అమావాస్య నాడు జాతర, మహా నైవేద్యం చెల్లింపు, బద్ది కడుగు ఉత్సవం నిర్వహిస్తారు. ఉగాది పర్వదినం రోజున సంప్రదాయం ప్రకారం అమ్మవారి దర్శనానికి అనుమతించమని ఈవో చెప్పారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు కోరారు.

పారిశుధ్య నిర్వహణపై

సీఎంవో నుంచి ఫోన్

హెల్త్ సిబ్బందిపై మండిపడ్డ కాకినాడ కమిషనరు భావన

గత రెండు రోజులుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ఏడీసీ, హెల్త్ ఆఫీసర్ సమావేశాలు

క్రమశిక్షణ చర్యలు తప్పవంటున్న అధికారులు

తమ సెక్షన్ నుంచి రూపాయి ఇచ్చేది లేదంటూ బ్లాక్‌మెయిల్ చేస్తున్న ఇన్‌స్పెక్టర్లు

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీల్లో పారిశుధ్య నిర్వహణపై నగరపాలక సంస్థలు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లోని ప్రజలకు అమరావతి నుంచి ఇంటిగ్రేటెడ్ వాయిస్ రికార్డింగ్ సిస్టమ్ (ఐవీఆర్ఎస్) ద్వారా వచ్చిన కాల్స్‌కి వారిస్తున్న సమాధానం ద్వారా పారిశుధ్యానికి పర్సంటేజ్ ఇస్తారు. కాకినాడలో పారిశుధ్యం పర్సంటేజ్ తగ్గడంతో ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచి కాకినాడ కార్పొరేషన్ అధికారులకు ఫోన్ వచ్చింది. పరిస్థితి మెరుగుపరుచుకోవాలని సూచించారు. దీంతో కమిషనరు భావన హెల్త్ సెక్షన్ సిబ్బందిపై మండిపడ్డారు. ఆ బాధ్యతలను అదనపు కమిషనరు సుధాకర్‌కి అప్పగించారు. ఏడీసీ, హెల్త్ ఆఫీసర్ పృథ్వీచరణ్ గత రెండు రోజులుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తూ పారిశుధ్యం మెరుగుపడకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పవంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య నిర్వహణపై స్థానికంగా కూడా పలు విమర్శలు వస్తుండడంతో ఇదే అదనుగా సీఎంవో నుంచి ఫోన్‌కాల్ రావడంతో అధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సర్వీస్ రూల్స్ లేని కారణంగా ఎటువంటి ట్రాన్స్‌ఫర్లు లేకపోవడంతో పాతుకుపోయిన శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అధికారులకే అల్టిమేటం జారీ చేశారు. కార్పొరేషన్ పరిధిలో జరిగే ఏ కార్యక్రమాలకైనా, మరి ఏ ఇతర అవసరాలకైనా సెక్షన్ నుంచి రూపాయి ఇచ్చేది లేదంటూ అధికారులను ఇన్‌స్పెక్టర్లు బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్టు సమాచారం. దీనిపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

ఆర్అండ్‌బీ ఇంజనీర్లపై

విచారణకు ఆదేశం

పిఠాపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని ఆర్అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు గురువారం రాత్రి ఆర్అండ్‌బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే జీవో నెం.141 జారీ చేశారు. పిఠాపురం-ధర్మవరం మధ్య ఆర్అండ్‌బీ రహదారి విస్తరణ, పునర్నిర్మాణ పనులపై 2021లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి పలు లోపాలను గుర్తించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని వెల్లడైంది. విజిలెన్స్ అధికారుల నివేదిక ఆధారంగా అప్పటి ఆర్అండ్‌బీ ఈఈ పి.మురళీకృష్ణ, డీఈఈ కేవీఎస్ రాఘవరావు, ఏఈఈ పి.అశ్రితలపై అభియోగాలు నమోదు చేశారు. దీనిపై విచారణకు విజయవాడ ఆర్అండ్‌బీ క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ జీవీ భాస్కరరావును విచారణాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రెండు నెలల్లోగా విచారణ పూర్తి చేసిన నివేదిక అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో లక్కీ కూపన్లను కలుపుతున్న దృశ్యం

అక్షర..లక్షలు!

ఆంధ్రజ్యోతి పాఠకాభిమానం.. యూనిట్ ఆఫీస్‌లో ఉమ్మడి జిల్లా లక్కీడ్రా

మూడు ప్రధాన బహుమతులతోపాటు 103 మందికి గిఫ్టుల నజరానా







ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం, ఎడిటోరియల్, యాడ్స్, సర్క్యులేషన్ ఉద్యోగులు, ఏజెంట్లు

తెలుగు భాష పరిరక్షణలో ఆంధ్రజ్యోతి కృషి అభినందనీయం

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్

దివాన్‌చెరువు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాష అభివృద్ధికి ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ నరసింహకిశోర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువులోని యూనిట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆంధ్రజ్యోతి లక్కీడ్రాకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'నా ఐపీఎస్ ప్రిపరేషన్‌లో కూడా ఆంధ్రజ్యోతి పత్రిక చదవడం ఎంతో ఉపకరించిందన్నారు. పాఠకులకు లక్కీడ్రా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ వారధిగా నిలుస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఆంధ్రజ్యోతి లక్కీడ్రా నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్ మాట్లాడుతూ పాఠకులకు, పత్రికకు ఉన్నఅనుబంధాన్ని గుర్తుచేస్తూ లక్కీడ్రా ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం లక్కీడ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బీఎం శ్రీనివాసరావు విజేతలను ప్రకటించారు. ఈ లక్కీడ్రాలో మొదటి బహుమతిగా మోటార్ సైకిల్, రెండో బహుమతిగా ఫ్రిజ్, మూడో బహుమతిగా టీవీ, ఇవి కాకుండా రూ.2 వేలు విలువ చేసే వంద గృహోపకరణ బహుమతుల విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, యాడ్స్ మేనేజర్ పీవీ కృష్ణారావు, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎస్ఎస్ఎస్ సత్యనారాయణ, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ రాజబాబు, స్టాఫ్ రిపోర్టర్ పి.రమేష్ నాగేంద్ర, ఆంధ్రజ్యోతి ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.

100 కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే..

1. ఏడిద భరతుడు, రాజమండ్రి
2. టి.సత్యవతి, రాజవొమ్మంగి
3. ఈతకోట నాగరాజు, మండపేట
4. బేహర వెంకటసుబ్బారావు, హుకుంపేట
5. ఆర్.ఎమ్.వి వెంకటరమణ, చీడిగ
6. గ్రంధి సత్యశ్రీ, రాజోలు
7. భాగ్య ఫ్యాబ్రిక్స్, కాకినాడ
8. ఎండీ ఖైరున్నసాబేగం, ఐ.పోలవరం
9. బి.సత్యవతి, రాజమండ్రి
10. కముజ సుబ్రహ్మణ్యం, చినకొత్తలంక
11. చెరుకూరి సాయిలక్ష్మిసూర్యకుమారి, గొల్లవిల్లి
12. జె.గణేష్, పెద్దాపురం
13. చుండ్రు వీవీ సత్యనారాయణ, రంగంపేట
14. సుంకర వెంకటరామమోహన్‌రావు, గేదెల్లంక
15 గేదెల శ్రీనివాస్, కపిలేశ్వరపురం
16. భూమా రామారావు, దూబచర్ల
17. వాసురెడ్డి కోటేశ్వరరావు, బొమ్మూరు
18. కల్వకోలను త్రినాధస్వామి, పెదగాడవల్లి
19. కల్లూరి సత్యప్రసాద్, కాకినాడ
20. జల మదన్‌మోహన్, రాజమండ్రి
21. తోట సత్యమూర్తి, కాకినాడ
22. గుబ్బల కీర్తిశ్రీ, రాజోలు
23. మానేపల్లి అబ్బాయిగిరి, కామనగరువు
24. కొండ్రకోటి రిషిశ్రీచరణ్, అమలాపురం
25. వల్లూరి పీటర్, సామర్లకోట
26. డెక్క మానస, పెద్దాపురం
27. ఎం.కిషోర్, గోవిందపురం
28. ఎస్.సత్యనారాయణరెడ్డి, అనపర్తి
29. టి.లక్ష్మణరావు, కాకినాడ
30. కింతాడి జగన్నాథం, వాడపాలెం
31. నామాల అరుణకుమారి, రాజమండ్రి
32. జీడిగుంట సూర్యకుమారి, పెద్దాపురం
33. విజ్జర లక్ష్మీరత్నకుమారి, గోకవరం
34. గుణ్ణం శ్రీహరిరావు, రామచంద్రరావు
35. కె.సతీష్‌కుమార్, మండపేట
36. బొక్కా వెంకటేశ్వరరావు, సామర్లకోట
37. జట్ల నాగేశ్వరరావు, రావులపాలెం
38. కె.వి.రాఘవరావు, రాజమండ్రి
39. ఎ.ఎస్.ఎస్.మూర్తి, లూటుకుర్రు
40. లొల్ల విశ్వమోహన్‌రావు, రాజమండ్రి
41. నడిపల్లి సంధ్యరాణి, కోటపాడు
42. ముక్కవిల్లి కృష్ణ ప్రసాద్, కొవ్వూరు
43. కొయలమూడి సత్యదేవరాయ, నిడదవోలు
44. జి.వి.ఎస్.శర్మ, భట్నవిల్లి
45. జాలిం రాముడు, జార్జిపేట
46. తేలుకుంట జగన్నాధరావు, పోతవరం
47. లింగాల శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ
48. కాకర్ల లక్ష్మీనారాయణ, వేట్లపాలెం
49. కె.నాగేశ్వరరావు, కాకినాడ
50. మద్దిపాటి సత్యనారాయణ, రంగంపేట
51. పెనుమళ్ళ సత్యవతి, కొత్తపేట
52. కముజు వెంకటస్వామి, కాట్రేనికోన
53. గంధవరపు శ్రీనివాసరావు, వాకలపూడి
54. జి.ఎస్.వి. సుబ్రహ్మణ్యం, రాజోలు
55. సందిక కనకరెడ్డి, కాకినాడ
56. పోతాబత్తుల శ్రీనివాసరావు, రాజమండ్రి
57. జి.మణికంఠ, రాజమండ్రి
58. కారింపూడి కృష్ణమోహన్‌రావు, ధవళేశ్వరం
59. కడి సూర్యప్రకాశ్‌రావు, విలసవిల్లి
60. గార్లపాటి గోపాలకృష్ణమూర్తి, ర్యాలి
61. కుర్రా శ్రీనివాసరావు, ఎం.చామవరం
62. దాట్ల దేవదానంరాజు, యానాం
63. తాడి రామకృష్ణ(బుజ్జి), మలికిపురం
64. కారుమూరి చిరంజీవి, యండగండి
65. టి.వేదంత వీరసాయి, పాలచర్ల
66. గెల్లి సూర్యనారాయణమూర్తి, రాజోలు
67. వంతల చిన్నారావు, అడ్డతీగల
68. పప్పుల మోక్షిత శ్రీనంద, బిక్కవోలు
69. ఆలపాటి రాజయోగం, రాజాంపాలెం
70. పుల్లి మధులత, నల్లజర్ల
71. తోరాటి చిరంజీవి చలపతిరావు, సంధిపూడి
72. కూచిమంచి నాగేంద్రప్రసాద్, అమలాపురం
73. కాద శ్రీరామకృష్ణ, తాటిపర్తి
74. పి.త్రినాథులు, అమలాపురం
75. పలుకూరి శ్రీరామ్, ధర్మవరం
76. జుత్తుక సాయి మౌనిక, ఇంద్రపాలెం
77. దాపర్తి రాంబాబు, చాగల్లు
78. ఆకోజు సురేష్‌బాబు, చింతూరు
79. బలుసు సత్యనారాయణమూర్తి, కాకినాడ
80. ఆరుమిల్లి రామన్న, శివకోటి
81. బండి లక్ష్మి, కొండెవరం
82. ఏడిద సత్యనారాయణ, పిఠాపురం
83. ఏలూరి సాయి జగన్నాథశ్రీ, యానాం
84. బుద్దరాజు సుబ్బరాజు, జగ్గంపేట
85. కరుటూరి సత్యనారాయణ, తాళ్లపాలెం
86. జి.ఆర్.ముత్తవల్లి, రాజమండ్రి
87. గుద్దాటి శ్రీహర్ష, ముమ్మిడివరం
88. గడా చిట్టి సూర్యం, చిన్నాయిగూడెం
89. గుత్తుల విజయలక్ష్మి, వేమగిరి
90. చెక్కా పాన్విత్, బొప్పెళ్ల
91. చప్పిడి స్వామి బాలరాజు, వేట్లపాలెం
92. కటికదల గంగరాజు, సోమేశ్వరం
93. పినపోతుల వెంకటనాగదేవి, అచ్యుతపురం
94. కె.సాహితీరమ్య, పెద్దాపురం
95. మోటేపల్లి శివరామమూర్తి, గోనాడ
96. కె.మహేష్‌బాబు, తాళ్లరేవు
97. పొట్లకాయల బంగారం, పిఠాపురం
98. దేవవరపు సాయిబాబు, చింతూరు
99. పెద్దింటి కళ్యాణి, ఓడలరేవు
100. యగ్నేష్ వడ్డి, తాటిపాక

దొమ్మేరులో వ్యక్తి దారుణ హత్య



కొవ్వూరు మండలం దొమ్మేరులో అతి కిరాతకంగా జరిగిన హత్య సంచలనంగా మారింది. దొమ్మేరు గ్రామానికి చెందిన పెండ్యాల ప్రభాకరరావు(47) గత కొంతకాలంగా కొవ్వూరు పట్టణంలో నివాసం ఉంటున్నాడు.గతంలో పెరల్స్ ఏజెంట్‌గా పని చేసేవాడు..అది మూసేయడంతో గత ఆరేళ్లగా వేస్టేజ్ ఆయుర్వేద ప్రొడక్ట్స్ ఏజెంటుగా పని చేస్తున్నాడు. ఇంటి వద్దే స్టాక్ పాయింట్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 26వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మృతుడు దొమ్మేరు శివారు డ్రాగన్ ఫ్రూట్ తోటల్లో అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. తల వెనుక, మెడపై, కుడి చేతిపై కత్తితో సుమారు 7 చోట్ల నరికి హత్య చేశారు. కుడిచేతి మణికట్టు వద్ద కత్తితో నరికి వేసి చేతివేళ్ల గుత్తిని మాయం చేశారు.

» కుడిచేతి వేళ్ళ గుత్తి మాయం » ఏడుచోట్ల కత్తితో నరికేసిన వైనం

» పోలీసులకు చిక్కని ఆయుధం » సీసీ ఫుటేజీ..సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్



మృతుడు పెండ్యాల ప్రభాకరరావు(ఫైల్)

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : తూర్పుగోదావరిజిల్లా కొవ్వూరు మండలంలోని దొమ్మేరు సంతమార్కెట్ నుంచి నందమూరు వెళ్లే రోడ్‌లో ఎన్‌హెచ్ బైపాస్ అండర్‌పాస్ సమీపంలోని నీరుకొండ శేషగిరిరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్స్‌తోటలో ప్రభాకరరావు మృతదేహన్ని గురువారం ఉదయం గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం అందించారు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్, పట్టణసీఐ పి.విశ్వం, ఎస్ఐ కె.జగన్మోహనరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్‌లను రప్పించి ఆధారాలను సేకరించారు. డాగ్‌లు పరిసర పంటల పొలాల్లో తిరుగుతూ స్పీడ్ హైవే అండర్‌పాస్ వరకు వెళ్లి వెనక్కి వచ్చేశాయి. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. సీసీ కెమెరా ఫుటేజీ, సెల్‌ఫోన్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. కత్తితో దాడి జరిగే సమయంలో చేయ్యి అడ్డుపెట్టాడాలేక కావాలనే చేతి గుత్తిని తీసుకువెళ్లారా అనే విషయమై పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో చేతి వేళ్ల, హత్యకు ఉపయోగించిన ఆయుధాల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు వివాహేతర సంబంధమా లేక మరే ఇతర కారణమైనా ఉందా అని వివిధ కోణాల్లో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉన్నాయి.ఈ విషయం కుటుంబీ కులకు తెలియడంతో కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడికి భార్య అనంతలక్ష్మి, కుమార్తె శ్రీవల్లీ ఉన్నారు. ఇటీవల కుమార్తెకు వివాహమైంది. ఉగాది పండుగను పురస్కరించుకుని అల్లుడు తారక్‌రెడ్డి గురువారం ఉదయం ఇంటికి వచ్చాడు. విషయం తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకుని బంధువులకు సమాచారం అందజేశారు. మృతుడి ఒంటిపై బంగారు గొలుసు, బంగారు కడియం, చేతికి బంగారు ఉంగరాలు 4 ఉండేవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభాకరరావుకు ఎవరో ఫోన్ చేసి బయటకు రప్పించారని, 8-30 గంటల నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని కుటుంబీకులు తెలుపుతున్నారు.భార్య పెండ్యాల అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు.హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పీ ఏ.వి.వి. సుబ్బరాజు పరిశీలించి సూచనలు చేశారు.కేసు దర్యాప్తులో రూరల్ సీఐ కె.విజయ్‌బాబు, దేవరపల్లి సీఐ డి.నాగేశ్వరనాయక్, కొవ్వూరు పట్టణ, మండలం, దేవరపల్లి ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆర్‌డీవో కార్యాలయం వద్దకు అని చెప్పి వెళ్లి

ప్రభాకరరావు ఆర్‌డీవో కార్యాలయం వద్దకు వెళుతున్నానని చెప్పారని కుటుంబీకులు చెబుతున్నారు. అయితే రాత్రి దొమ్మేరు తోటల వద్దకు ఎందుకు వెళ్లారనేది అనుమానాస్పదంగా మారింది. మృతుడి యాక్టివా కూడా రోడ్డు పక్కగా పార్క్‌చేసి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మృతుడిపై సంఘటనా స్థలంలోనే దాడి చేసినట్టు పోలీసులు గుర్తించారు. డాగ్ స్క్వాడ్ కూడా ఎక్స్‌ప్రెస్ హైవే వరకూ వెళ్లడంతో హత్యకు పాల్పడిన వారు అటుగా పారిపోయి ఉంటారని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి 8 గంటల సమయంలో మృతుడికి చివరగా ఫోన్ చేసింది ఎవరనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మాలజిస్ట్ ఆత్మహత్యాయత్నం కేసులో

నిందితుడు దీపక్ అరెస్ట్

» ఇంకా బాధితులెవరైనా ఉంటే సమాచారం ఇవ్వండి

» వివరాలు గోప్యంగా ఉంచుతాం : డీఎస్పీ భవ్య కిశోర్

» నిలకడగా బాధిత యువతి ఆరోగ్యం : వైద్యులు



కేసు వివరాలు తెలుపుతున్న డీఎస్పీ భవ్య కిశోర్, చిత్రంలో సీఐ బాజీలాల్, ఎస్ఐ శివప్రసాద్

రాజమహేంద్రవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): కిమ్స్ బొల్లినేని ఆస్పత్రిలో ఫార్మాలజిస్ట్ గా పనిచేస్తున్న నల్లపు నాగాంజలి ఆత్మహ త్యాయత్నం కేసులో నిందితుడిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సౌత్‌జోన్ డీఎస్పీ ఎస్. భవ్యకిశోర్ వివరాలను వెల్లడించారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రౌతుగూడెం గ్రామానికి చెందిన నల్లపు దుర్గారావుకు మార్తె నాగాంజలి వికాస్ ఫార్మసీ కళాశాలలో ఫార్మ్-డి ఫైనలియర్ చదువుతోంది. ప్రకాశనగర్‌లోని కిమ్స్ బొల్లినేని ఆస్పత్రిలో 9నెలల నుంచీ ఫార్మాలజిస్ట్‌గా పనిచేస్తోంది. అదే ఆస్పత్రిలో ఏజీఎం/మెడికల్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న దువ్వాడ మాధవరావు దీపక్ కార్యాలయం పక్కన ఉన్న ఒక గదిలో ఉంటోంది. పది రోజుల కిందట యువతి తండ్రి దుర్గారావు కు మార్తె గదికి వెళ్లిన సమయంలో ఆమె నీరసంగా ఉండడం గమనించి ప్రశ్నించారు. దీపక్ అనే వ్యక్తి తనను ప్రేమ పేరుతో మోసగించి వేధింపులకు పాల్పడుతున్నట్టు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు. ఇదిలావుండగా ఈ నెల 23న నాగాంజలి కళ్లు తిరిగి పడిపోయిందని తండ్రి ఫోన్ చేయగా బంధువులతో కలిసి వచ్చి చూడగా అపస్మారక స్థితిలో ఉందన్నారు. ఆమె గదిలోని డైరీలో లభించిన సూసైడ్ నోట్‌లో దీపక్ తనను మోసగించాడని.. అతడి టార్చర్ భరించలేక వేక్యూనోరియం బ్రోమైడ్ 10 ఎంజీ ఇంజక్షన్ తీసుకున్నానని.. తన చావుకు అతడే కారణమని రాసినట్టు తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దీపక్‌ని నిందితుడిగా గుర్తించామని డీఎస్పీ తెలిపారు. అతడు పరారీలో ఉండడంతో ఎస్పీ నరసింహకిశోర్ ఆదేశాలతో ప్రకాశం నగర్ సీఐ ఆర్ఎస్‌కే బాజీలాల్ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటుచేసి నిఘా పెట్టామన్నారు. తమకు అందిన సమాచారంతో నిందితుడు దీపక్‌ని గురువారం ఉదయం రాజమహేంద్రవరంలో సీఐ బాజీలాల్ అరెస్టు చేశారన్నారు. మహిళలు, యువతులు, బాలికలకు ఏవైనా ఇలాంటి తీవ్రమైన సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేస్తే తగుచర్యలు తీసుకుంటామన్నారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఆత్మహత్య వంటి నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. దీపక్ బాధితులు ఇంకా ఎవరైనా సమస్యలు ఎదుర్కొని ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాధితురాలు, నిందితుడి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. బాధితురాలి ఫోన్‌లో డేటా డిలీట్ చేశారనే అనుమానాలు వ్యక్తంచేస్తున్నారని..సెల్‌ఫోన్లను ఫోరెన్సిక్ సైన్సు ల్యాబ్‌కి పంపించామని చెప్పారు. ఒకవేళ అలాంటిది ఏమైనా జరిగినా డేటాను రిట్రీవ్ చేయిస్తామన్నారు. కేసులో ప్రతిభచూపిన సీఐ బాజీలాల్, ఎస్ఐ ఎస్.శివప్రసాద్, పీసీలు వి. శివప్రసాద్, జే.ఈశ్వరరావును ఎస్పీ నరసింహకిశోర్ అభినందించి రివార్డులు ప్రకటించారు.

కండీషన్ సీరియస్‌గానే ఉంది

● డాక్టర్ దీపక్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న అంజలి పరిస్థితి విషమంగానే ఉందని కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి జనరల్ మెడిసిన్ వైద్యుడు దీపక్ తెలిపారు. ఈ మేరకు గురువారం డాక్టర్ రామరాజుతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. అంజలి బ్రెయిన్‌కి రక్తసరఫరా తగ్గడం వల్ల డ్యామేజీ అయ్యిందని, బ్రెయిన్‌డెడ్ కాలేదని చెప్పారు. రికవరీ అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని, కండీషన్ సీరియస్‌గానే వుందన్నారు. వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మరోపక్క అంజలి ఆరోగ్యంగా రావాలని తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రివద్ద పడిగాపులు గాస్తున్నారు.

పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య




నాయుడు లక్ష్మి

ముమ్మిడివరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలు జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం గేదెల్లంక పంచాయతీ హనుమాన్ సెంటర్‌కు చెందిన నాయుడు లక్ష్మి (74) బుధవారం ఈ అఘాయిత్యానికి పాల్పడింది. అల్సరు వ్యాధితో గత ఐదేళ్లుగా బాధపడుతున్న ఆమె ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఆమె భర్త పట్టాభి పెరాలసిస్ వ్యాధితో మంచానికి పరిమితమవ్వడం, ఇద్దరు కుమారుల్లో చిన్న కుమారుడు రామకృష్ణ గుండెపోటుతో మృతిచెందడం వంటి వాటితో విరక్తి చెందిన లక్ష్మీ బుధవారం పురుగులమందు తాగి అపస్మారక స్థితికి లోనవ్వడంతో బంధువులు ఆమెను అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈమె గతంలో గేదెల్లంక ఎంపీటీసీగా పనిచేశారు. ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ బి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

రౌతులపూడి, మార్చి27(ఆంధ్రజ్యోతి) రాజవరం గ్రామానికి చెందిన దార్ల వీరాచార్యులు(65) మృతి చెందాడు. సైకిల్ పై వెళ్లుతున్న సమయంలో ట్రాక్టర్ ట్రక్కు ఢీకోనడంతో ట్రాక్టర్ కిందపడి మృతి చెందాడు. మృతిడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీస్‌లు కేసు నమోదు చేసారు. పోస్టుమార్టం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

లాడ్జిలో వ్యక్తి మృతి



ప్రతీప్ మృతదేహం

కాకినాడ క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ బాలాజీ చెరువు సెంటర్లోని ఓ లాడ్జిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసారు. వివరాలు ఇలా వున్నాయి... కృష్ణా జిల్లా రాయనగరం గ్రామానికి చెందిన పాతపాటి ప్రతీప్ (41) బాంబినో సేమ్యా కంపెనీలో ఏరియా సేల్స్ మేనేజర్‌గా పని చేస్తున్నా డు. కాకినాడలో ఉన్న డిస్ట్రిబ్యూటర్లను కలిసేందుకు నెలలో రెండుసార్లు వస్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం కాకినాడ వచ్చి వసుధ లాడ్జిలో దిగాడు. బుధవారం రాత్రి గదిలో మద్యం సేవించాడు. ఉదయం రూమ్ బోయ్ చూసేసరికి విగతజీవిగా పడి ఉన్నాడు. అతడు గుండె పోటుతో మరణించి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. కాకినాడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే సేఫ్టీ ఉన్నతాధికారి సందర్శన



రైల్వే భద్రతా విభాగాలను పరిశీలిస్తున్న భద్రతా ఈడీ త్రిపాఠి

సామర్లకోట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రైల్వే బోర్డు కార్యనిర్వాహక సంచాలకుడు (భద్రత) అధికారి డీఎం త్రిపాఠి (న్యూఢిల్లీ) గురువారం కాకినాడజిల్లా సామర్లకోట రైల్వేస్టేషన్ పరిధిలో పలు భద్రతా విభాగాలను పరిశీలించి భద్రతా చర్యలకు ఇస్తున్న ప్రాధాన్యతాక్రమాన్ని స్వయం గా తెలుసుకున్నారు. సిగ్నలింగ్, టెలికమ్యూని కేషన్ అంశాల్లో నూతన పద్ధతులను ఏ రీతిలో అమలు చేస్తున్నారో తెలుసుకున్నారు. ప్రయా ణికుల భద్రతకు పటిష్ట వ్యవస్థలో భాగంగా కవచ్‌ను ఇటీవలి కాలంలో అమలు చేస్తుండడంతో దాదాపు ప్రమాదాలకు ఎర్రజెండా పడిన ట్లైంది. దక్షిణమధ్య రైల్వేలో విజయవంతంగా అమలు చేస్తున్న కవచ్ భద్రతా వ్యవస్థ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విస్తరించి ఉన్న 130 కిలోమీటర్ల మేర రైలు ట్రాక్ వెంబడి భద్రతా చర్యల పనితీరుపై ఈడీ త్రిపాఠి పరిశీలించి సం తృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు సామ ర్లకోట రైల్వేస్టేషన్లో ప్రత్యేక రైలు దిగిన ఈడీకి సామర్లకోట రైల్వే సూపరింటెండెంట్ ఎం.రమే ష్ మొక్క అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సామర్లకోట రైల్వేస్టేషన్ పరిధిలో వివిధ శాఖల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు



అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సుబ్బారావు తదితరులు

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమజిల్లా పుల్లేటికుర్రు శివారు చినలంక వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. మతిస్థిమితంలేని ఈ మహిళ కోసం ఎవ్వరూ రాకపోవడంతో మాచవరం నాగాబత్తుల సాహెబ్ మోమోరియల్ ట్రస్టు ఛైర్మన్ నాగాబత్తుల సుబ్బారావు తన సొంత ఖర్చులతో పోలీసుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. యలమించిలి బుచ్చిబాబు, సత్యాల కొండలరావు, నాగాబత్తుల మధుబాబు సహకారంతో ప్రత్యేక వాహనంలో తీసుకుని వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. కాగా గతంలో సుబ్బారావు ఇద్దరు అనాథలు మృతిచెందగా వారికి ట్రస్టు తరుపున అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో వారి సేవలను ఎస్ఐ కె.చిరంజీవితోపాటు పలువురు అభినందించారు.

జి.అగ్రహారంలో డెంగ్యూ కేసు నమోదు

● అప్రమత్తమైన అధికారులు

● గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



గంగలకుర్రులో పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

అంబాజీపేట, మార్చి 27(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా అంబాజీపేట మండలం గంగలకుర్రు అగ్రహారం పరిధిలోని దంగేటివారిపాలెంలో ఓ డెంగ్యూ కేసు నమోదైం ది. గ్రామానికి చెందిన రాయుడు పద్మ రెండు వారాల క్రితం అయినవిల్లి మండలం చింతనలంక కూలి పనికి వెళ్లింది. అయితే జ్వరం రావడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించారు. జ్వరం తగ్గకపోవడంతో ఆమె బంధువులు కొత్తపేట సీహెచ్‌సీలో వైద్యం చేయించారు. అయితే మధ్య లో ఆమెకు చికెన్‌పాక్స్ రావడంతో మందులు వాడటం మానేసింది. దీంతో ఆమెకు జ్వరం విపరీతంగా రావడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పద్మకు వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూగా నిర్ధారించారు. దీంతో అప్రమత్తమైన అధికారులు అంబాజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కేవీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీహెచ్‌వో బి.అప్పారావు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఎన్.మౌనిక ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు ఆ ప్రాంతం లో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశా రు. మురుగునిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీహెచ్‌వో అప్పారావు సూచించారు.

కాకినాడ జిల్లా ఎస్పీని ఆశ్రయించిన ప్రేమజంట

కాకినాడ క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రేమించుకుని పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నామని, తమ కుటుంబ స భ్యుల నుంచి ఎటువంటి ఇబ్బందులు లేకుం డా రక్షణ కల్పించాలని కోరుతూ నూతన వధూవరులు కాకినాడ జిల్లా ఎస్పీని కోరారు. గురువారం కాకినాడ జిల్లాపోలీసు కార్యాలయానికి వెళ్లి ఈ మేరకు వినతిపత్రం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా పి.గన్నవరానికి చెందిన దూనబోయిన ఉమ, కాకినాడజిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరానికి చెందిన గుడాల చైతన్యవీర్ నాలుగేళ్లుగా ప్రేమించుకుని గురువారం ప్రేమ వివాహం చేసుకున్నారు. తాము మేజర్లమని, సామాజికపరంగా వేర్వేరు కులాలు కావడంతో పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడంతో వేరే గత్యంతరం లేక వివాహం చేసు కున్నామన్నారు. తామిద్దరం ఇష్టపూర్వకంగా ప్రేమ వివాహం చేసుకున్నామని ఇరు కుటుంబాల నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. రెండు కుటుంబాలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

టి.కొత్తపల్లి సొసైటీలో నిధులు స్వాహా

● రైతుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశం

ఐ.పోలవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): టి.కొత్తపల్లి సొసైటీలో నిధుల స్వాహాపై రైతులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సేవలందించాల్సిన సొసైటీలు అవినీతి సంఘాలుగా తయారయ్యాయి. ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి సొసైటీలో జరిగిన అవినీతి బాగోతాన్ని రైతులే స్వయంగా బట్టబయలు చేసి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సొసైటీలో కార్యదర్శిగా పనిచేస్తున్న కె.తిరుమలకుమార్ నిధులు స్వాహా చేశారని రైతులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అవినీతి అక్రమాలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి హాజరైన సహకార సంఘం అధికారి వెంకటనారాయణ ఎదుట నిధుల స్వాహా బాగోతంపై రైతులు మండిపడ్డారు. సుమారు రూ.20లక్షల సొసైటీ నిధులతో పాటు రైతులకు జమ చేయాల్సిన మూడు శాతం వడ్డీ రాయితీ నిధులను కార్యదర్శి పక్కదారి పట్టించారని రైతులు ఆరోపించారు. రైతుల రుణాలు కట్టించుకోవడంలో కూడా అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. సొసైటీ అక్రమాలపై రైతులు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు ఫిర్యాదు చేశారు. దీనిపై మురమళ్ళ డీసీసీబీ మేనేజర్ మనోహర్‌ను వివరణ కోరగా సొసైటీలో అక్రమాలు జరిగాయని రైతులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై సూపర్‌వైజర్ సుంకర శ్రీరామ్‌కుమార్‌ను విచారణకు ఆదేశించామన్నారు. నివేదిక అనంతరం చర్యలు ఉంటాయన్నారు.

మన్యం సమస్యలపై సీఎంకి ఎమ్మెల్యే శిరీష వినతి

● రంప నియోజకవర్గంలో నిర్వాసితుల సత్వర న్యాయానికి చంద్రబాబు భరోసా



చంద్రబాబుతో రంప ఎమ్మెల్యే శిరీష

రంపచోడవరం, మార్చి27(ఆన్‌లైన్): మన్యం సమస్యలపైనా, పోలవరం నిర్వాసితుల సమస్యల పైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికి భరోసా ఇచ్చారు. గురువారం పోలవరం వచ్చిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే శిరీష కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గంలోని పలు సమస్యలపైనా, పోలవరం నిర్వాసితుల పునరావాస సమస్యలపైనా విన్నవించారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. అనంతరం నిర్వాసితులతో సమా వేశమైన ఆయన గత ఐదేళ్లలో పోలవరం ప్రగతి నిలిచిపోవడం, నిర్వాసితుల పరిహారం, పునరావాసం అంశాలను సైతం జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వంటి అంశాలను ఆయన నిర్వాసితు లతో ప్రస్తావించారు. పోలవరం నిర్మాణ పనుల తోపాటు పునరావాస చర్యల ప్రగతిని కూడా సమాంతరంగా సమీక్షిస్తామని, నిర్వాసితులకు అందించాల్సిన పునరావాస ప్యాకేజీని కూడా పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వం నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి చెల్లించామని చంద్రబాబు అన్నారు. జగన్ మాదిరిగా కల్లబొల్లి కబుర్లను చెప్పి నిర్వాసితులను మోసంచేసే పాలనలే దని ఆయన పేర్కొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై చర్యలు

కాకినాడ క్రైం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ ఈనెల 24న లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ విషయం తెలిసిందే. లోతైన విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులకు కాకినాడ ఎస్‌డీపీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పర్యవేక్షించే హెడ్ కానిస్టేబుల్ సింహాద్రినాయుడు పాత్ర ఉన్నట్లు గుర్తించారు. విచారణలో భాగంగా ఎస్ఐతో పాటు అతని డ్రైవర్ సెల్‌ఫోన్‌లను పరిశీలించగా గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా సింహాద్రినాయుడుకు తరుచూ డబ్బులు పంపినట్లు నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని ఏసీబీ అధికారులు కాకినాడ జిల్లా ఎస్పీకి నివేదించారు. పలు కేసుల్లో నిరాధార ఆరోపణల నేపథ్యంలో బయటపడే వ్యక్తుల పేర్లు తొలిసారి స్థానిక పోలీస్‌స్టేషన్ల అధికారుల కంటే ముందుగానే సింహాద్రినాయుడుకు తెలుస్తాయి. ఆ సమయంలో అతడు పోలీస్‌స్టేషన్లకు ఫోన్‌చేసి మీ స్టేషన్ పరిధిలో నమోదైన ఫలానా అట్రాసిటీ కేసులోని వ్యక్తులు ఆ కేసులో దోషులుగా నిరూపించలేదు కాబట్టి వాళ్ళ మీద ఎటువంటి కేసు ఉండదు అని సంబంధిత పోలీస్ అధికారులకు చెప్పి ఈ కేసు నుంచి మేము మిమ్మల్ని బయటపడేస్తాం అని చెప్పి వాళ్ళని డబ్బులు అడగండి అని చెప్పి ప్రోత్సహించేవాడు. ఇలాగే గత కొన్నాళ్లుగా అన్ని స్టేషన్లతోను రాయబారాలు నడిపాడు. సదరు పోలీస్ అధికారులు డబ్బులు వసూలు చేసి కొంత వారు తీసుకుని కొంత సింహాద్రినాయుడుకు పంపేవారు. ఈ క్రమంలోనే పిఠాపురం రూరల్ ఎస్ఐకి కూడా ఇదే సలహా ఇచ్చి ఆయన్ను ఇరికించడంతోపాటు నాయుడు ఇరుక్కున్నాడు. ఈ ఆరోపణలు రుజువు కావడంతో సింహాద్రినాయుడుని ఎస్పీ వీఆర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకున్నారు. కొద్ది రోజుల్లో అతనిపై వేటు వేయనున్నట్టు సమాచారం.

రాష్ట్రంలో సారా నిర్మూలనకు కృషి చేయాలి

● రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌రాహుల్‌దేవ్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న కాకినాడ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక

ప్రత్తిపాడు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాటుసారా నిర్మూలనకు అన్నివిధాలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ కోరారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎక్సైజ్‌స్టేషన్‌లో గురువారం జిల్లా ఎక్సైజ్ నేరాల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్‌దేవ్‌శర్మ మాట్లాడుతూ ప్రతిగ్రామం నాటుసారా లేని గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. నవోదయం2.0 కార్యక్రమం ద్వారా నాటుసారావల్ల జరిగే దుష్పరిణామాలు ప్రజలకు వివరించాలని సూచించారు. గంజాయి తదితర ఎక్సైజ్ నేరాలు అదుపునకు అన్నివిధాలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ రేణుక మాట్లాడుతూ నవోదయం 2.0లో భాగంగా మారుమూల గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జయమౌనికలు జిల్లాలో ఎక్సైజ్ నేరాల అదుపునకు తీసుకుంటున్న చర్యలు ఎక్సైజ్ నేరాల పరిస్థితి వివరించారు. ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటుచేసి నాటుసారా తదితర ఎక్సైజ్ నేరాలపట్ల ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్థానిక ఎక్సైజ్ సీఐ పి. శివప్రసాద్‌తోపాటు జిల్లాలోని ఏఈ ఎస్‌లతో పాటు అన్ని సర్కిల్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆదిత్య పూర్వ విద్యార్థి భారతదేశ పాదయాత్ర

● ఇప్పటి వరకు 27 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాల్లో పూర్తి



పూర్వవిద్యార్థిని అభినందిస్తున్న ఆదిత్య యాజమాన్యం శేషారెడ్డి

గండేపల్లి, మార్చి 27(ఆంధ్రజ్యోతి): గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో 2019 నుంచి 2023 విద్యా సంవత్సరంలో పెట్రోలియం టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగంలో విద్యనభ్యసించిన విద్యార్థి చి.తిలోత్తమన్, ఎస్.సంపూర్ణ భారతదేశ యాత్ర తలపెట్టి ఇప్పటివరకు 27 రాష్ట్రాలు, ఐదు కేంద్ర పాలిత ప్రాంతాలు చుట్టివచ్చారు. గురువారం ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తిలోత్తమన్ ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డిని కలుసుకుని తాను భారతదేశ యాత్ర(కాలి నడకన, బైల్ లిఫ్ట్) చేస్తున్న సంగతి వివరించారు. డాక్టర్ సతీష్‌రెడ్డి తిలోత్తమన్‌ను అభినందించారు. యాత్ర విజయవంతం కావాలని అనుకున్న లక్ష్యం నెరవేరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఆదిత్య యూనివర్శిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డిని గౌరవపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. ఈసందర్భంగా తిలోత్తమన్ మాట్లాడుతూ 2024నవంబరు 11న కుంభకోణం తమిళనాడులో తన యాత్ర ప్రారంభించానన్నారు. ఇది పూర్తిగా నగదు రహిత ఒక్క రూపాయి ఖర్చులేకుండా పాదయాత్ర లేదా ఎవరైనా రహదారి వెంట వాహనదారుల సహకారంతో లిఫ్ట్ అడిగి ప్రయాణించానన్నారు. ఆయా ప్రాంతాల్లో గుడి, వసతి సత్రం, అన్నదాన కేంద్రాల్లో ఆహారం స్వీకరించి ప్రయాణం కొనసాగిస్తున్నట్లు వివరించారు. యువత మత్తుపదార్థాల వల్ల బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవడం కుటుంబాలను ఛిద్రం చేసుకోవడం చూశానని, తన యాత్ర యువతపై ఎక్కువ ప్రభావం చూపుతుందనే ఉద్దేశ్యంతో యాత్ర ప్రారంభించానన్నారు. వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయలను, భాషలను, వ్యక్తుల అభిరులు తెలుసుకున్నానన్నారు. ఏప్రిల్ నెలాఖరుకి యాత్ర కుంభకోణంలో పూర్తి చేస్తానని తెలిపారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థులకు సత్కారం

కోరుకొండ, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పశ్చిమగోనగూడెం మోడల్ ప్రాథమిక పాఠశాల,కోటికేశవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల నుంచి నవోదయకు ఎంపికైన విద్యార్థులను పీఆర్టీయూ మండల ఉపాధ్యాయ సంఘం గురువారం ఘనంగా సత్కరించారు. పెన్నులు, పరీక్ష అట్టలు, కంపార్టుమెంట్ బాక్సులు, మెమోంటోలు అందజేశారు.

పాతతుంగపాడు ఉపసర్పంచ్‌గా ప్రభావతి

దివాన్‌చెరువు, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రాజానగరం మండలం పాతతుంగపాడు ఉపసర్పంచ్‌గా పోటి ప్రభావతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఈవోపీఆర్డీ వైవీవీఎస్ఎస్ లక్ష్మి ప్రకటించారు. గురువారం పాతతుంగపాడు పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ఎన్నికలో అభ్యర్థి ప్రభావతిని పంచాయతీసభ్యుడు మేడిద సూర్యారావు ప్రతిపాదించగా, మరోసభ్యుడు గంగి సత్యనారాయణ బలపరిచారని తెలిపారు. దీంతో ఉపసర్పంచ్‌గా ప్రభావతి గెలిచినట్టుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించి ధ్రువపత్రాన్ని అందజేశారు.

మురమండ ఉపసర్పంచ్‌గా వీరబాబు

కడియం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని మురమండ ఉపసర్పంచ్‌గా యర్రంశెట్టి వీరబాబును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు ఈవోపీఆర్‌డీ రామ్‌ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. వార్డు సభ్యులంతా వీరబాబును ఉపసర్పంచ్‌గా ఎన్నుకోవడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా వీరబాబును ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అభినందించారు. సభ్యులంతా గ్రామాభివృద్ధికి సహకరించాలని, పారిశుధ్యం, తాగునీటిపై శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, ప్రత్తిపాటి రామారావుచౌదరి, దేవళ్ల రాంబాబు, వట్టికూటి దత్తుడు, నల్లూరి రామకృష్ణ, ముత్యాల రాంబాబు, మడగల చిన్నమ్ములు పాల్గొన్నారు.

మునికూడలి ఉపసర్పంచ్‌గా సత్యవేణి

సీతానగరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని మునికూడలి పంచాయతీ ఉపసర్పంచ్ ఎన్నిక గురువారం ప్రశాంతంగా జరిగింది. 4వ వార్డు మెంబరు ఆనుమిల్లి సత్యవేణి ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు ఈవోపీఆర్డీ మూర్తి తెలిపారు. మొత్తం 10 మంది సభ్యులకు గాను అందరూ హాజరుకాగా టీడీపీకి చెందిన సత్యవేణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను టీడీపీ నాయకులు సానిపిని రామారావు, రామకృష్ణ తదితరులు అభినందించారు.

మల్లవరం ఉప సర్పంచ్‌గా ప్రసన్న

గోకవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లవరం ఉప సర్పంచ్‌గా లంక ప్రసన్న(6వ వార్డు మెంబరు) ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి (పంచాయతీ విస్తరణాధికారి)గా వ్యవహరించిన ఎం.రాజేశ్వరరావు తెలిపారు. గతంలో కూడా ప్రసన్నే ఉపసర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆ తరువాత కొన్ని అనివార్య కారణాలతో ఆమె తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉపసర్పంచ్ ఎన్నిక కోసం గురువారం అధికారులు ఏర్పాట్లు చేయగా ప్రసన్నను మరోమారు ఉపసర్పంచ్‌గా మెజార్టీ వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎల్ఎన్‌పురం ఉప సర్పంచ్‌గా శ్రీనివాసరావు

అనపర్తి మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మీనరసాపురంలో గతంలో ఉప సర్పంచ్ పదవి చేపట్టిన గంజా మంగమ్మ రాజీనామా చేయడంతో అధికారులు గురువారం ఎన్నిక నిర్వహించారు. ఈ పోటీలో పది వార్డు మెంబర్లకు గాను టీడీపీ, వైసీపీలకు చెరో ఐదు ఓట్లు లభించాయి. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య వైసీపీ పెద్దలు రాజీ కుదిర్చారు. చెరో రెండున్నర సంవత్సరాలు పదవి చేపట్టే విధంగా చేశారు. దీని ప్రకారం సర్పంచ్ విజయగోపాలరాజు వైసీపీ సానుభూతిపరుడు శ్రీలం శ్రీనివాసరావుకు ఓటు వేయడంతో విజయం సాధించారు.

ఓబీసీల అభివృద్ధికి మంత్రిత్వశాఖ ఉండాలి

అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల



సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్ యాదవ్

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ఓబీసీల అభివృద్ధికి మంత్రిత్వ శాఖను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 52శాతం ఉన్న ఓబీసీలకు కేంద్ర బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ బీసీగా ఉన్నప్పటికీ దేశంలో ఓబీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలతో అధికారంలోకి వచ్చిన సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి స్థానిక సంస్థల్లో 44శాతం రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టాలని, 2014లో చేసిన సర్వేగాని గత ప్రభుత్వం చేసి సర్వే ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎంబీసీ వర్గాలకు రూ.250 కోట్లు రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని, విదేశీ విద్యను బీసీ వర్గాలకు అందించాలని, ప్రతి నియోజకవర్గంలో కళాశాల స్థాయి హాస్టళ్ల ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తణుకుకు సత్యవరప్రసాద్‌ను, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా కణితి మల్లేశ్వరి, రాజమండ్రి అధ్యక్షురాలుగా కంచుబోయిన వెంకటరామలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా శిరీష, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శిగా ముదపాక పద్మలను నియమిస్తున్నట్టు వరప్రసాద్ యాదవ్ ప్రకటించారు.

నేటి నుంచి ఆధార్ సేవలు

నెలాఖరుకు అందరూ ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలి

రంగంపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 28వ తేదీ నుంచి రంగంపేట మండలం వడిశలేరు, సింగంపల్లి-1 సచివాలయంలో ఆధార్ అప్డేషన్ కేంద్రాలు ప్రారంభించి ఈకేవైసీ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని సివిల్ సప్లై డీటీ గొలుగూరి బాపిరాజు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో ఇటీవల ప్రవేశపెట్టిన తెల్ల రేషన్‌కార్డుల్లో పెండింగ్‌లో ఉన్న కొంతమంది కార్డుదారుల ఈకేవైసీ నమోదులో భాగంగా మండలంలో ఆధార్ అప్డేషన్ సెంటర్ లేక ప్రజలంతా గండేపల్లి వెళ్తున్నారని రేషన్ డీలర్లు తెలుపగా ఆధార్ జిల్లా కోఆర్డినేటర్‌ను ఫోన్‌లో సంప్రదించి సమస్య తెలిపి వడిశలేరు, సింగంపల్లి సచివాలయాల్లో ఆధార్ అప్డేషన్ కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, ప్రజలంతా రెండు సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్‌ల్ని సంప్రదించాలన్నారు. ఆధార్ అప్డేషన్ అయిన తరువాత రేషన్‌షాప్ డీలర్‌ను సంప్రదించి ఈకేవైసీ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు. మండలంలో ఎక్కువ మంది ఐదేళ్లు దాటిన పిల్లల ఆధార్ అప్డేషన్ చేయించుకోని వారు ఉన్నారని, వారి తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకొని అప్డేషన్ చేసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు. అలాగే తాత్కాలిక చదువుల నిమిత్తం, ఇతర పనుల నిమిత్తం గ్రామాంతరం వెళ్లిన వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిధిలోనే ఉంటే వారు ఉంటున్న ఏరియాలో రేషన్‌షాప్ డీలర్ వద్ద అయిన ఈకేవైసీ చేయించుకోవచ్చని, దీని కోసం స్వగ్రామం రానవసరం లేదని సివిల్ సప్లై డీటీ గొలుగూరి బాపిరాజు తెలిపారు. ఈ నెల 31వ తేదీ లోపు ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలని చెప్పారు.

ఏరువాక శాస్త్రవేత్తలు..పంట పొలాల పరిశీలన



కృష్ణునిపాలెంలో పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

గోకవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు నేలకొరిగిన పంట పొలాలను గురువారం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు పరిశీలించారు. కృష్ణునిపాలెం, తంటికొండ, కొత్తపల్లి గ్రామాలలో కిందకు వాలిన వరి, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు వారు పలు సూచనలు చేశారు. వరి పంట పూర్తిగా ఒరిగి, కోతకు దగ్గరగా ఉంటే కోతలు మొదలు పెట్టుకోవాలని, పాక్షికంగా వాలి పాలు పోసుకునే దశలో ఉన్నట్లైతే 5శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేసుకోవాలన్నారు. పక్వానికి వచ్చిన మొక్కజొన్న పంటను కూడా తొందరగా కోసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చల్లా వెంకట నరసింహారావు, మాధవరావు, వ్యవసాయాధికారులు రాజశ్రీ, దుర్గాభవాని, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు నర్సరీ రైతులు కృషి

కడియం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు కడియం నర్సరీ రైతులు చేస్తున్న సేవలు అభినందనీయమని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ పేర్కొన్నారు. కడియం నర్సరీమెన్ అసోసియేషన్ భవనాన్ని సందర్శించి అధ్యక్షుడు రత్నం అయ్యప్పను అభినందించారు. కార్యక్రమంలో జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం.రాజ్‌కుమార్, కొండేపూడి నాగు, తాడాల నాగేశ్వరరావు, గాజుల రత్తయ్య, రత్నం బాబ్జి, బోడపాటి సత్యనారాయణ, అడ్డగర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయండి

నన్నయ యూనివర్శిటీ వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో వచ్చే నెల 4న జరుగుతున్న ఆర్ట్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ కోరారు. ఆదికవి నన్నయ యూనివర్శిటీకి ఏపీ సృజనాత్మకత, సాంస్కృతిక కమీషన్ చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి హాజరై వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తేజస్వి మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఏప్రిల్ 4వ తేదీన అమరావతి చిత్రకళ వీధి పేరుతో ఆంధ్రస్ మోస్ట్ వైబ్రెంట్ ఆర్ట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం తరపున నిర్వహించనున్న ఈకార్యక్రమానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును వీసీ ప్రసన్నశ్రీను కలిసి ఇప్పటికే ఆహ్వానించామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల తరపున విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ మాట్లాడుతూ సృజనాత్మకతను వెలికితీసేందుకు సాంస్కృతికశాఖ నిర్వహిస్తున్న ఆంధ్రస్ ఆర్ట్ ఫెస్టివల్, సాంస్కృతిక రాజధాని అయిన రాజమహేంద్రవరంలో నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.రమణేశ్వరి, రాజరాజేశ్వరిదేవి, పీఆర్వో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

అంగన్‌వాడీ భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గోరంట్ల



వేమగిరిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. గురువారం వేమగిరిలో నూతనంగా నిర్మించిన రెండు అంగన్‌వాడీ భవనాలను ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్‌వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసే విధంగా ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. వేమగిరిలో రూ.31.50 లక్షల పనులు పూర్తి చేశామని,మరో రూ.50 లక్షల పనులకు అంచనాలు సిద్ధం చేశామన్నారు. ఇదిలా ఉండగా దుళ్ల జడ్పీ హైస్కూల్లో నిర్మించిన భోజనశాలను ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. హెచ్ఎం సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ గ్రామానికి చెందిన దాత యన్నమని లక్ష్మీపతి రూ.10 లక్షలతో హైస్కూల్లో పలు నిర్మాణాలు, పనులు చేపట్టారని, అలాగే వాష్ ఇనిస్టిట్యూట్ 13.5 లక్షలు, దాత చిట్టూరి వెంకన్న రూ.1.5 లక్షలు వెరసి రూ.15 లక్షలతో భోజనశాల నిర్మించారని తెలిపారు. ఈ సందర్భంగా దాతలు యన్నమని లక్ష్మీపతి, చిట్టూరి వెంకన్న, వాష్ ఇనిస్టిట్యూట్ సంస్థ డైరెక్టర్ ఆనంద్‌లను సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో మార్గాని సత్యనారాయణ, కొండపల్లి పట్టియ్య, ప్రత్తిపాటి రామారావుచౌదరి, కంటిపూడి శ్రీను, గుర్రపు సత్యనారాయణ, మజ్జి పద్మచెల్లుబోయిన శ్రీను, ఐసీడీఎస్ పీడీ కె.విజయకుమారితోపాటు పలువురు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుంచి కళాశాల పునఃప్రారంభం

రంగంపేట, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 1వ తేదీ నుంచి రంగంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల పునః ప్రారంభమవుతుందని, ఆ రోజు నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తామని, 7వ తేదీ నుంచి మొదటి సంవత్సరం అడ్మిషన్స్ ప్రారంభం అవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ బి.హేమ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తమ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియంలో అందుబాటులో ఉన్నాయని, కళాశాలలో అన్ని వసతులు ఉన్నాయని మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని ప్రిన్సిపాల్ హేమ పేర్కొన్నారు.

లారీ కింద తల పెట్టి యాచకుడి మృతి

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రధాన రైల్వేస్టేషన్ సమీపంలో రన్నింగ్‌లో ఉన్న లారీ కింద తలపెట్టి ఒక యాచకుడు మృతిచెందాడు. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. ఆ ప్రాంతంలో యాచిస్తూ తిరిగే మానసిక స్థితి సక్రమంగా లేని సుమారు 45 ఏళ్ల వయసున్న వ్యక్తి గురువారం ఒక లారీ అటుగా వెళ్తుండగా దాని కింద తలపెట్టి మృతిచెందాడని పోలీసులు తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి వుంది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

రాజమహేంద్రవరం సిటీ 27(ఆంధ్రజ్యోతి): స్థానిక లలితానగర్ కుచెందిన 20 ఏళ్ల యువతి కనిపించడం లేదని త్రీటౌన్ పోలీసులు తెలిపారు. మెయిన్‌రోడ్డులో బట్టల కొట్టులో పనిచేసే యువతి ఈనెల 26న షాపు వద్దకు వెళ్తున్నట్టు చెప్పి వెళ్లి తిరిగి రాలేదన్నారు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

29న ప్రతి డివిజన్‌లో టీడీపీ జెండా ఎగరాలి

కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 29న రాజమహేంద్రవరంలోని ప్రతి డివిజన్‌లో తెలుగుదేశం జెండా ఎగురవేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక హోటల్ జగదీశ్వరిలో గురువారం టీడీపీ మెంబర్‌షిప్ కార్డులకు సంబంధించి నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో తొలుత ఆయన ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సభ్యత నమోదుకార్డుకు సంబంధించి రిజిస్ట్రేషన్లు బాట్ యాప్ లో పక్కగా చేయాలన్నారు. ఈనెల 29న ఏకేసీ కళాశాల పక్కనే ఉన్న పార్కులో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ ఉంటుందన్నారు. ఈ పార్కుకు గతంలో ఎన్టీఆర్ పేరు పెట్టగా వైసీపీ నాయకులు అధికార బలుపుతో ఈ ప్రాంతాన్ని హ్యాపీస్ట్రీట్ పార్కుగా మార్చారని, అలాగే టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్న ప్రాంతంలో కప్పుసాసర్ పెట్టారన్నారు. అల్లు రామలింగయ్య హోమియో కళాశాలకు రూ4.10 కోట్లు నిధులు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ అయ్యిందన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి క్రైస్తవ లోకానికి తీరని లోటన్నారు. అన్నింటిలోను వైసీపీ రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి లోకేశ్ దృష్టికి మీసేవ కేంద్రాల నిర్వాహకుల సమస్యలను తీసుకువెళ్లిన సందర్భంగా ఎమ్మెల్యే వాసుకు జిల్లా మీసేవ ఆపరేటర్ల సంఘం ధన్యవాదాలు తెలిపింది. ఈమేరకు గురువారం స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని జీయోన్ అందుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే వాసు వైసీపీ ప్రభుత్వంలో మీసేవలను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వంలో పూర్వవైభవం తీసుకువస్తుందన్నారు. కార్యక్రమాల్లో మీసేవా ఆపరేటర్ల సంఘం నాయకుడు ఎస్‌కే అమీద్, విజయానంద్, రవితోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను క్షోభపెట్టొద్దు

ఎవరి వల్లనో కష్టం వచ్చిందని, మానసిక క్షోభ కలిగిందని ఆత్మహత్యలకు, అఘాయిత్యాలకు పాల్పడి తల్లిదండ్రులను క్షోభ పెట్టొద్దని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేయడానికి కారకుడైన దీపక్ ఎక్కడ ఉన్నా పట్టుకుంటారని ఇప్పటికే చెప్పానని, అన్నట్లు గానే నుఅరెస్టు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం మీ భద్రత-మా బాధ్యత కార్యక్రమం చేపట్టానని గుర్తుచేశారు. వైసీపీ వాళ్ల రాజకీయం చేయాలని చూడకూడదని, చేతనైతే బాధితురాలికి న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యే వాసు హితవు పలికారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే పల్లెబాట

ఎమ్మెల్యే బత్తుల



నిడిగట్లలో గ్రామస్థుడి నుంచి అర్జీ స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

రాజానగరం/కోరుకొండ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నియోజకవర్గంలో పల్లెబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా రాజానగరం మండలం పల్లకడియం, కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. దీనిలో భాగంగా జనవాణి నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, పలు సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. వీటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్ని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా రైతుల భూములకు సంబంధించి విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, భూమి వివాదాలు, సంక్షేమ పథకాల సమస్యలు, రోడ్ల డ్రైనేజీలు, తాగు, సాగునీరు, ఉపాధి హామీ పనులు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించినట్టు చెప్పారు. 10 నెలల కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలతో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామన్నారు. నిడిగట్ల గ్రామానికి రక్షిత మంచినీరు ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ ఫీజుల నియంత్రణకు చట్టం చేయాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చట్టం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ కోరారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులకు ముందస్తు అడ్మిషన్లు చేసి పుస్తకాలను డోర్ డెలివరీ చేస్తున్నాయని, కొన్ని కార్పొరేట్ స్కూళ్లకు గుర్తింపులేదని, సీబీఎస్ఈ అనుమతుల్లేకుండా స్కూళ్లు నడుపుతున్నారని, ఈ అక్రమాలను అరికట్టాలని కోరుతున్నామని తెలిపారు. ఇలాంటి అక్రమ వ్యవహారాలకు పాల్పడుతున్నవారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు జిల్లా విద్యాశాఖాధికారికి ఒక వినతిపత్రం అందజేశామని కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై నిఘా: సీఐ



నిర్మానుష ప్రదేశాల్లో తుప్పల తొలగింపును పర్యవేక్షిస్తున్న సీఐ గణేష్

ధవళేశ్వరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైన నిర్మానుష ప్రదేశాలపై నిఘా పెట్టినట్లు సీఐ టి.గణేష్ తెలిపారు. దీనిలో భాగంగా జీటీపీఎస్ కాలనీ వెనుక గోదావరి గట్టుపై గుబురుగా పెరిగిపోయిన ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను పంచాయతీ సిబ్బంది సహాయంతో తొలగించి గట్టు పొడవునా శుభ్రం చేయించారు. గ్రామంలో నిర్మానుష ప్రదేశాలు అసాంఘిక కార్యకలాపాలకు నెలవు కాకుండా ఉండే విధంగా ఆయా ప్రాంతాల్లో పెరిగే పిచ్చి మొక్కలను, తుప్పలను తొలగించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

వద్దన్నా..వినరే!



ప్లాస్టిక్ వినియోగం ఎంతలా పెరిగిపోయిందో చెప్పేదే ఈ చిత్రం.. ఎందుకంటే రాజమహేంద్రవరం తాడితోట వద్ద కేవలం ఒక డ్రెయినేజీలో సిల్ట్ తీస్తే కొండలా ప్లాస్టిక్ బయటకు వచ్చింది.. ప్లాస్టిక్ వినియోగం వద్దని అటు డాక్టర్లు.. మరో వైపు ప్రభుత్వం.. ఇంకో వైపు అధికారులు హెచ్చరిస్తున్నా జనంలో మాత్రం మార్పు కానరావడంలేదు. ఎందుకంటే వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు విరివిగా ఇస్తుండడంతో జనం కూడా ఆ కవర్లలో వస్తువులు తెచ్చుకుని బయట పడేస్తున్నారు.. అవి ఇలా డ్రెయినేజీల్లో పేరుకుపోతున్నాయి.. ప్లాస్టిక్ నియంత్రించాల్సిన అధికారులు కళ్లు మూసుకుని కూర్చుండడంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారిపోయింది.. - ఫొటోగ్రాఫర్, రాజమహేంద్రవరం

డ్వాక్రా మహిళలు జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలి

డీఆర్‌డీఏ డైరెక్టర్ మూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ మూర్తి

రాజానగరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకుని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్‌వీవీఎస్ మూర్తి పేర్కొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్వయం సహాయక సంఘాలకు రుణ సౌకర్యం, జీవనోపాధి, వార్షిక ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని వీవోఏలకు ఎన్యుమిరేటర్స్‌కు గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ ప్రతి డ్వాక్రా మహిళ తమ జీవనోపాధి వృద్ధికి కావాల్సిన అప్పులు పొందేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకునేందుకు సంఘం వారీగా ప్రణాళిక తయారు చేసుకుని తమ జీవనోపాధి మెరుగు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం గుమ్మడి సునీత, సీసీలు జి.నాగార్జున, భీమరాజు, మైథిలి, ఆశాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్లాపస్‌పై ఉన్నత స్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ప్లాపస్ చైర్మన్ గాయత్రిదేవి

రాజమహేంద్రవరం, మార్చి 27(ఆంధ్రజ్యోతి): పర్మనెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్(ప్లాపస్)పై సంస్థ చైర్మన్ ఎ.గాయత్రి దేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మీ గురువారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు, తాగునీటి సరఫరా, పారిశుధ్య, వైద్య, తపాలా, టెలీఫోన్, బ్యాంకింగ్ వంటి సేవలకు సంబంధించి సమస్యలను, వివాదాలను ప్లాపస్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. సుమారు రూ.కోటి వరకూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కోర్టు ఫీజు లేకుండా రాజీ మార్గం ద్వారా సత్వర పరిష్కారం పొందవచ్చని వారు సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 27(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం దివాన్‌చెరువు సమీపంలో బ్రిడ్జి కౌంటీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు.కాకినాడ జిల్లా తొండంగికి చెందిన పెదపూడి సురేష్ (34)రాజమహేంద్రవరం రూరల్ కొంతమూరులో తన చెల్లి వద్ద ఉంటూ రాజమహేంద్రవరంలో వడ్రంగి పనులు చేసుకుంటున్నాడు. గురువారం ఉదయం పని నిమిత్తం దివాన్‌చెరువు వైపు బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి తొట్టి ఆటో ఢీకొట్టింది. ఈ సంఘటనలో సురేష్ తలకు తీవ్రగాయమైంది. స్థానికులు రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతిచెందాడు. ఈ మేరకు బొమ్మూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఫార్మాసిస్టు పరిస్థితి
విషమం
నిందితుడిని అరెస్టు
చేసిన పోలీసులు 3

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

దొమ్మేరులో
దారుణ హత్య
ఆ చివరి కాల్ ఆధారంగా
కేసు దర్యాప్తు 4

శుక్రవారం | 28-3-2025

Rajamahendravaram |Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | రాజమహేంద్రవరం సిటీ

అక్షర.. లక్షలు!

'ఆంధ్రజ్యోతి' పాఠకాభిమానం

ఒక్కటా రెండా ఏకంగా గత 23 ఏళ్లుగా నిరాటంకంగా 'ఆంధ్రజ్యోతి' ప్రయాణం దిగ్విజయంగా కొనసాగుతోంది. ప్రజా సమస్యలపై మా అక్షరం మీ ఆయుధం అంటూ పోరాడడమే కాదు.. పాఠకులకు ఆనందం పంచుతోంది.. వారి ఆదరణ చూరగొంటోంది.. పత్రికకు, పాఠకులకు మధ్య ఉన్న అనుబంధాన్ని పదిలం చేసుకుంటోంది. అక్షరాలా లక్షలాది రూపాయల బహుమతులు.. కాదు కాదు.. ఏకంగా కోటి విలువైన బహుమతులను తమ అభిమాన పాఠకులకు అందిస్తోంది. దీనిలో భాగంగా ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ కార్ అండ్ బైక్ రేస్ పేరుతో ఆంధ్రజ్యోతి లక్కీడ్రా కార్యక్రమాన్ని చేపట్టింది. నాలుగు నెలలపాటు కూపన్లు ప్రచురించి, పాఠకుల నుంచి అందుకున్న ఆ కూపన్లను లక్కీడ్రాగా గురువారం రాజమహేంద్రవరం జిల్లా కార్యాలయంలో నిర్వహించింది. జిల్లా నుంచి ముగ్గురు విజేతలను ఎంపిక చేసింది. మొదటి మూడు స్థానాలు కోనసీమ పాఠకులనే వరించగా.. ఇక జిల్లాలో 100మందిని కన్సొలేషన్ బహుమతులకు ఎంపిక చేసింది.. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను ఎంపిక చేశారు. విజేతలైన పాఠకులకు బ్రాంచి మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు ఫోన్‌లో సమాచారం అందించారు.


కూపన్ తీస్తున్న ఎస్పీ

2లో


ఆంధ్రజ్యోతి అదృష్టవంతుల ఎంపిక ఇలా : ఉమ్మడి జిల్లా యూనిట్ కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా తీసి తొలి ముగ్గురు విజేతలను ప్రకటిస్తున్న ఎస్పీ నరసింహకిశోర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బ్రాంచి మేనేజర్ శ్రీనివాసరావు, ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్, సర్క్యులేషన్ మేనేజర్ గోపాలకృష్ణ, యాడ్స్ మేనేజర్ కృష్ణారావు, స్టాఫ్ రిపోర్టర్లు సత్యనారాయణ, రమేష్

కూపన్ తీస్తున్న ఎమ్మెల్యే

ప్రథమ బహుమతి : బైక్
విజేత : టీఎస్‌వీఎస్.సూర్యనారాయణమూర్తి, మందపల్లి
ద్వితీయ బహుమతి : ఫ్రిడ్జ్
విజేత : అడబాల సత్యనారాయణ, శృంగవరప్పాడు
తృతీయ బహుమతి : టీవీ
విజేత : ములస అప్పలరాజు, రామచంద్రపురం

నాకు లక్ తగిలింది!



మా అమ్మాయికి జన్మించే బిడ్డ అదృష్టం ఇది. ఎందుకంటే మేం మా అమ్మాయికి సీమంతం చేస్తుండగా నాకు ఫోన్ వచ్చింది.. ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో జిల్లా ప్రథమ బహుమతి గెలుచుకున్నారని.. ఆనందం వేసింది.. చాలా ఏళ్లుగా ఆంధ్రజ్యోతి పాఠకుడిని .. ప్రతి ఏడాది డ్రా కోసం ఎదురు చూస్తుంటా.. ఈ ఏడాది ఆ లక్ నాకు తగిలింది.
- సూర్యనారాయణమూర్తి, మందపల్లి, కోనసీమ

తెలుగు భాషను కాపాడుతున్న ఆంధ్రజ్యోతి



తెలుగు భాషను 'ఆంధ్రజ్యోతి' పత్రిక కాపాడుతోంది. ఎన్నో దేశాలు మాతృభాషను బతికించుకునేందుకు కృషి చేస్తున్నాయి. తెలుగు భాషకు ప్రాధాన్యత ఇస్తున్న ఆంధ్రజ్యోతితో నాకెంతో అనుబంధం ఉంది. ఈ రోజు నన్ను లక్కీడ్రాకు గెస్ట్‌గా పిలవడం ఆనందంగా ఉంది. నేను చదువుకునే రోజుల్లో ఆంధ్రజ్యోతి పత్రిక చదివిన ఘటనలు కళ్లెదుట కదలాడుతున్నాయి.
- నరసింహకిశోర్, ఎస్పీ, తూర్పుగోదావరి జిల్లా

నిజాన్ని నిర్భయంగా రాసేది ఆంధ్రజ్యోతి



నాకు దిక్సూచి ఆంధ్రజ్యోతి.. నా నియోజకవర్గంలో ఆంధ్రజ్యోతి జిల్లా కార్యాలయం ఉండడం ఆనందంగా ఉంది. సమాజ స్థాపనలో ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయం. ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయడంలోనూ, ప్రజల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అనిర్వచనీయమైంది.. నిజాన్ని నిర్భయంగా రాయగలిగింది ఆంధ్రజ్యోతి పత్రిక మాత్రమే.
- బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం


పోస్టర్ విడుదల చేస్తున్న (క్రియేటివిటీ అండ్ కల్చరల్) కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి

4న అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రాజమహేంద్రవరం నగరంలోని లాలాచెరువు రోడ్డు మార్గంలో ఏప్రిల్ 4వ తేదీన అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శనకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని ఏపీ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి (క్రియేటివిటీ అండ్ కల్చర్) కమిషన్ చైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి తెలిపారు. రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కళలకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిత్రకళా వీధి ప్రదర్శనలో పాల్గొనేందుకు ఇప్పటికే 500 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా వచ్చే నిధులతో రాజమహేంద్రవరంలోని దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కల్చరల్ డైరెక్టర్ ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రదర్శనలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు 'అమరావతిఫెస్టివల్.కామ్' ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.అమరావతి చిత్రకళా వీధి ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరించారు.

1 నుంచి ప్రభుత్వ పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) :రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెంచడానికి కార్యాచరణ అమలు చేయనున్నామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో గురువారం నిర్వహించిన యూటీఎఫ్ ఆఫీస్‌బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 1 నుంచి 15వ తేదీ వరకూ టీచర్లు ఆయా పాఠశాలల ఆవాసప్రాంతాల్లో ఎన్‌రోల్‌మెంట్ క్యాంపు నిర్వహించాలన్నారు. ఊరిబడిని నిలబెట్టేందుకు ఉపాధ్యాయులంతా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎం.షరీఫ్, ఉపాధ్యక్షురాలు విజయగౌరి, రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి, జిల్లా కోశాధికారి ఈవీవీఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో జిల్లా కార్యవర్గం

రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ (ఫ్యాప్టో) జిల్లా నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. రాజమహేంద్రవరంలోని ఎన్‌జీవో హోంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడిగా జేడీఐజే డానియల్ బాబు (ఎస్టీయూ), ప్రధాన కార్యదర్శిగా పి.జయకర్ (యూటీఎఫ్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా పి.శేషబ్రహ్మం (డీటీఎఫ్), వి.రవికుమార్ (బీటీఏ), కార్యదర్శులుగా డి.దుర్గారావు (ఏపీటీఎఫ్ 257), కె.డేవిడ్ లివింగ్‌స్టన్ (ఏపీటీఎఫ్ 1938), హెడ్మాస్టర్ల సంఘం నుంచి కేవీ రమణరావు ఎన్నికయ్యారు. ఫ్యాప్టో రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడు కె.నరహరి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

పల్లె పోరు!

జిల్లాలో వేడెక్కిన పల్లె రాజకీయం


ఎంపీపీ సుమను అభినందిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి మనోజ్‌రెడ్డి, ఎమ్మెల్యే నల్లమిల్లిరామకృష్ణారెడ్డి

- హోరాహోరీగా ఉప ఎన్నిక
- బిక్కవోలు ఎంపీపీ బీజేపీ వశం
- అభ్యర్థిని ప్రకటించి తప్పుకున్న వైసీపీ
- 11 చోట్ల ఉపసర్పంచ్‌లకు పోటీ
- మూడు చోట్ల మాత్రమే ఏకగ్రీవం
- మిగిలిన చోట్లా పోటాపోటీ
- ఉండ్రాజవరం ఎన్నిక వాయిదా
- కోఆప్షన్ పదవులదీ ఇదే తీరు

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)
జిల్లాలో రాజకీయం వేడెక్కింది.. గురువారం జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు నువ్వా నేనా అంటూ తలపడ్డారు.ఎక్కడ చూసినా కూటమి పైచేయి సాధించింది. నాడు వైసీపీ పంచన ఉన్న గ్రామస్థాయి నాయకులంతా కూటమి పంచన చేరారు. గెలుపునకు పాటుపడ్డారు. రాష్ట్రంలో తొలిసారి బీజేపీకి బిక్కవోలు ఎంపీపీ పదవి దక్కింది. వైసీపీ నుంచి కూటమి తరపున బీజేపీ ఈ స్థానాన్ని కైవసం చేసు కుంది. నాలుగేళ్లకు ముందు బిక్కవోలు ఎంపీపీ పదవి వైసీపీకి దక్కింది. గత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించడంతో పాటు, వైసీపీ అడ్రస్ గల్లంతైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వివిధ కారణాల వల్ల ఖాళీ అయిన పదవులు కూటమికి అనుకూలంగా మారుతున్నాయి. బిక్కవోలు ఎంపీపీ పదవి బీజేపీకి రాగా ఉపసర్పంచ్ ఎన్నికలు మాత్రం పార్టీలక తీతంగా జరిగాయి.పైగా ఈ పంచాయతీ పాలకవర్గాల గడువు కేవలం కొన్ని నెలలు మాత్రమే ఉండడంతో కూటమి వీటిపై దృష్టిపెట్టలేదు. బిక్కవోలు ఎంపీపీగా తేతలి సుమ ఎన్నిక య్యారు. ఆమె గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసి ఎంపీటీసీ అయ్యారు. తర్వాత ఆమె బీజేపీ లోకి మారడంతో ప్రస్తుతం బీజేపీ తరపున కూటమి అభ్యర్థిగా పోటీ చేయగా 10 మంది ఎంపీటీసీలు మద్దతు ఇచ్చారు. వైసీపీ అభ్యర్థిని ప్రకటించి కూడా ఎన్నికలలో పాల్గొనకపోవడం గమనార్హం. రంగంపేట మండల కోఆప్షన్ సభ్యుడిగా సిద్దెల వంశీధర్ ఎన్నికయ్యారు. జిల్లాలో 12 మంది ఉపసర్పంచ్ పదవులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కాగా, ఉండ్రాజవరం ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది. ఉండ్రాజవరం పంచాయతీ వార్డు సభ్యుడు మృతి కారణంగా వాయిదా వేశారు. గోకవరం మండలం మల్లేశ్వరం ఉప సర్పంచ్‌గా లంక ప్రసన్న, కొవ్వూరు మండలం పెనకనమెట్ట ఉపసర్పంచ్‌గా కొడమంచిలి వెం కట్రావు,రాజానగరం మండలం పాతతుంగపాడు ఉపసర్పంచ్‌గా పోటి ప్రభావతి, గోపాలపురం మండలం కొవ్వూరుపాడు ఉప సర్పంచ్‌గా జనపాటి నాగమణి, వెంకటాయ పాలెం ఉపసర్పంచ్‌గా వి.అమరప్రసాదరెడ్డి, తాళ్లపూడి మండలం తాడిపూడి ఉప సర్పంచ్‌గా పిట్టా తమ్మారావు, అనపర్తి మండలం లక్ష్మీనరసింహాపురం ఉపసర్పంచ్‌గా శీలం శ్రీనివాస్, రంగంపేట మండలం మర్రిపూడి ఉప సర్పంచ్‌గా నూకతట్టు అప్పాయమ్మ, కడియం మండలం మురమండ ఉప సర్పంచ్‌గా యర్రంశెట్టి వీరబాబు, సీతానగరం మండలం మునికూడలి ఉప సర్పంచ్‌గా అనిమెల్లి సత్యవేణి ఎన్నికయ్యారు.వీరిలో మర్రిపూడి, మురమండ,మునికూడలి ఉపసర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉప ఎన్నికల నేపథ్యంలో పల్లె రాజకీయం మారిపోయింది.

బిక్కవోలు మండల పరిషత్‌లో బీజేపీ పాగా

అనపర్తి/బిక్కవోలు,మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : బిక్కవోలు ఎంపీపీగా తొస్సిపూడి ఎంపీటీసీ తేతలి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ఎన్నికకు పంచాయతీ రాజ్ డీఈ కర్రి అచ్యుతరామారెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.ఎన్నికలకు 10 మంది ఎంపీటీసీ సభ్యులు హాజరుకాగా వీరిలో తొస్సిపూడి ఎంపీటీసీ తేతలి సుమ ఎంపీపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్ గడువు ముగిసే సరికి ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో సుమ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. గత ఎన్నికల్లో బిక్కవోలు మండలంలోని 20 ఎంపీటీసీ స్థానాలను వైసీపీ కైవసం చేసుకోగా కొమరిపాలెం ఎంపీటీసీ కొవ్వూరి జ్యోతిర్మయి ఎంపీపీగా ఎన్నికయ్యారు.గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పరాజయం పాలు కావడంతో ఆమె తన ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. దీంతో బిక్కవోలు ఎంపీపీ పదవికి ఎన్నికలు నిర్వహించారు.గతంలో కొంత మంది ఎంపీటీసీలు కూటమి పంచన చేరగా.. గురువారం మరో ఏడుగురు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరిని పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో తేతలి సుమ(తొస్సిపూడి), జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండాపు శాంతిశ్రీలక్ష్మి(బిక్కవోలు), కొర్ల చక్రరావు (మెళ్లూరు), పోలినాటి సువర్ణలత(ఇళ్లపల్లి), బండారు శివ (ఊలపల్లి) ఉన్నారు. ఈ ఎన్నికలకు వైసీపీ తమ అభ్యర్థిని ప్రకటించుకున్నప్పటికీ ఎన్నికలకు దూరంగా ఉన్నారు.దీంతో బీజేపీ అభ్యర్థి సుమ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం ఎన్నికల అధికారి అచ్యుతరామారెడ్డి నూతన అధ్యక్షురాలు సుమతో ప్రమాణం చేయించారు.సుమను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర,కూటమి నాయకులు కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, చిట్టిబాబు చౌదరి, పల్లె శ్రీనివాసరెడ్డి,ఆళ్ళ గోవిందు, నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి అభినందించారు.


పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు



2027కే పోలవరం

ప్రాజెక్టు సందర్శనలో సీఎం చంద్రబాబు

రాజమహేంద్రవరం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : పోలవరం పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పనులను గురువారం సందర్శించి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ప్రాజెక్టు నుంచి నీళ్లొదిలే లోపే పునరావాసం పూర్తి చేస్తామన్నారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసి నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వం మీదన్నారు. పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడానికి అవసరమైన సిబ్బందిని కూడా ఇస్తామని చెప్పారు. 2014 ముందు నిర్వాసితులకు చాలా తక్కువ పరిహారం ఇచ్చారని,2014లో తాము అధికారంలోకి రాగానే 4,311 కోట్లు పరిహారం చెల్లించినట్టు చెప్పారు. మొత్తం రూ.829 కోట్లు నిర్వాసితుల అకౌంట్లలో జమ చేశామన్నారు. పరిహారం రూ.10 లక్షలు ఇస్తానని చెప్పిన జగన్ ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, వరదల సమయంలో కూడా బాధితులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే 2020నాటికే ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు.వైసీపీ నిర్లక్ష్యం వల్ల ఖర్చు బాగా పెరిగిపో యిందన్నారు.రూ.400 కోట్లతో తాము డయాఫ్రంవాల్ నిర్మిస్తే, వైసీపి నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని చెప్పారు. ఇవాళ మళ్లీ రూ. 990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నామన్నారు. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారని, విచారణ జరిపించి, అర్హులందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. పునరావాసంతో పాటు మీ ఆదాయమార్గాలు, జీవన ప్రమాణాలు పెరిగే చర్యలు తీసుకుంటామన్నారు.ఇళ్లు నిర్మించుకునే గిరిజనులకు రూ.75వేలు అదనంగా అందిస్తామన్నారు. అంతకు ముందు డయాఫ్రంవాల్ పనులను పరిశీలించారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడుకు ముందు ఘన స్వాగతం లభించింది. ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. సీఎం కూడా అందరినీ పలకరిస్తూ ముందుకు వెళ్లారు. పోలవరం నిర్వాసితులు, ఇతరులు సీఎంకు వినతి పత్రాలు ఇచ్చారు.అనేకమంది జై బాబు జైజై బాబు అంటూ నినాదాలు చేశారు. ఆయన వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, కె.పార్థసారధి,ఎమ్మెల్యేలు పితాని సత్యనారాయణ,బత్తుల బలరామకృష్ణ,జ్యోతుల నెహ్రూ, రుడా చైర్మన్ బీవీఆర్ చౌదరి ఉన్నారు.


పురుషోత్తపట్నం మంచినీటి పథకం కార్మికులతో సమీక్షిస్తున్న మంత్రి దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, ఎమ్మెల్యే బత్తుల

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడండి

సత్యసాయి పథకం కార్మికులతో సమీక్షించిన మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ,మార్చి 27 (ఆంధ్రజ్యోతి):వేసవి దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం పురుషోత్తపట్నం శ్రీసత్యసాయి మంచినీటి పథకం యూనియన్ ఉద్యోగులతో మాట్లాడారు. సత్యసాయి మంచినీటి పథకం కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈ విషయమై సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.చిత్తశుద్ధి ఉండడం వల్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సొంత నిధులతో కార్మికులకు రెండు నెలల జీతం చెల్లించారన్నారు. త్వరలోనే మీకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా,పీఎఫ్ చెల్లింపు సమస్య కూడా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంతి, జేసీ చిన్నరాముడు,ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.


నందమూరు గ్రామంలో పంటకోత ప్రయోగం

ఎకరాకు 57 బస్తాల దిగుబడి

ఆశాజనకంగా రబీ పంట.. పంట కోత ప్రయోగంలో వెల్లడి

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : రబీ పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని జిల్లా గణాంకశాఖ జాయింటు డైరెక్టర్ ఎల్.అప్పలకొండ తెలిపారు. మండలంలోని నందమూరు గ్రామంలోని రైతు గన్నమని సురేష్ వ్యవసాయ క్షేత్రం సర్వే నంబరు 86/2, పంట రకం పిఆర్ - 126లో వ్యవసాయాధికారి ఎ.గంగాధర్ ఆధ్వర్యంలో పంట కోత ప్రయోగం గురువారం నిర్వహించారు. జిల్లా గణాంకశాఖ జేడీ ఎల్.అప్పలకొండ, ఉప గణాంక అధికారి జె.సూర్యనారాయణ, కొవ్వూరు సహాయ గణాంక అధికారి బి.నీలిమ పాల్గొన్నారు.55 మీటర్ల విస్తీర్ణంలో పంటకోత ప్రయోగం నిర్వహించగా 26.600 కిలో గ్రాముల దిగుబడి రావడం జరిగిందన్నారు. ఈ లెక్కన ఎకరం పంటకు సుమారుగా 57 బస్తాల దిగుబడి వస్తుందని అంచనా వేశారు.ఈ పంటకోత ప్రయోగంలో వ్యవసాయ విస్తర్ణాధికారి ఎన్. శ్రీని వాస్, గ్రామ ఉద్యాన సహాయకులు టి.శేషమని, ఎస్‌బీఐ బీమా అధికారి టి.రాజు, రైతులు శ్రీను, మణికంఠ పాల్గొన్నారు.



కోటసత్తెమ్మ ఆదాయం రూ.30.86 లక్షలు

నిడదవోలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : తిమ్మరాజుపాలెం కోట సత్తెమ్మ ఆలయ హుండీలను గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో లెక్కించారు. సుమారు 120 రోజులకు రూ.28.86 లక్షల ఆదాయం రాగా అన్నదాన హుండీ ద్వారా రూ. 1,99,937లు మొత్తం రూ.30.86 లక్షల ఆదాయం లభించినట్టు దేవస్థాన అసిస్టెంట్ కమిషనర్ వి.హరి సూర్య ప్రకాష్ తెలిపారు. బంగారం 19 గ్రాముల 500 మిల్లీలు, వెండి 260 గ్రాములు లభించినట్టు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఎండోమెంట్ పర్యవేక్షణాధికారి బీఎల్.నరసింహారావు,ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ దేవులపల్లి రవిశంకర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు బహిరంగ వేలం

గోపాలపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని వారపుసంతతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌కు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు గ్రామ పంచాయతీ సూచించిన నిబంధనలకు లోబడి పాల్గొనాలన్నారు. గోపాలపురం గాంధీభవన్‌లో ఎనిమిది షాపులకు విడివిడిగా వేలం నిర్వహించటం జరుగుతుందన్నారు.

పనులు చేయకుంటే కాంట్రాక్ట్ రద్దుచేయండి

● మున్సిపల్ చైర్‌పర్సన్ రత్నకుమారి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): టెండరు పూర్తయి కౌన్సిల్ ఆమోదం పొందిన అభివృద్ధి పనులు చేపట్టని కాంట్రాక్టర్లకు నోటీసులు అందించి, కాంట్రాక్ట్ రద్దు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఇందులో 23 అంశాలతో కూడిన అజెండాను సభ్యులు చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా టీడీపీ ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ పెద్ద కాంపాక్టర్ మరమ్మతులు ఎందుకు చేపట్టడం లేదన్నారు. మున్సిపల్ మేనేజర్ పి.సాయిబాబు మాట్లాడుతూ పెద్ద కాంపాక్టర్ మరమ్మతులు చేపట్టడానికి రూ. 20 లక్షల ఖర్చు అవు తుందన్నారు. పిల్లలమర్రి మురళీ కృష్ణ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి పోస్టుమార్టం రూమ్ వరకు రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయడంతో గౌతమీనగర్ వాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్డుపై పార్కింగ్ చేయకుండా నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటుచేసి నిబంధనలు అతిక్రమించిన వారికి అపరాధ రుసుము విధించాలన్నారు. కోర్టు ప్రాంగణంలో ఉన్న పబ్లిక్ మరుగుదొడ్ల నిర్వహణను మున్సిపాల్టీ చేపట్టాలన్నారు. కమిషనర్ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ పబ్లిక్ మరుగుదొడ్ల నిర్వహణ మున్సిపాల్టీ చేపట్టడానికి లేదన్నారు. బత్తి నాగరాజు మాట్లాడుతూ కరెంటు ఆఫీసు వీధిలో సీసీడ్రెయిన్ నిర్మాణానికి టెండర్ పూర్తయిందని కాంట్రాక్టరు పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నా.. పనులు ఎందుకు నిలుపుదల చేశారన్నారు. ఏఈ సందీప్, సుమంత్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ చేసుకోలేదన్నారు. కంటమణి రమేష్‌బాబు మాట్లాడుతూ టెండరు పూర్తయి కౌన్సిల్ ఆమోదం పొందిన పనులు ఏఏ దశల్లో ఉన్నాయో కౌన్సిలర్లకు తెలియజేయాలన్నారు. సూరపనేని చిన్ని మాట్లాడుతూ 13,17 వార్డులలో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంజూరైన పనులను కాంట్రాక్టర్ చేపట్టలేదన్నారు. చైర్‌పర్సన్ 4వ వార్డులో కవర్ స్లాబ్ పనులను ప్రారంభించలేదన్నారు. వైస్ చైర్మన్లు మన్నె పద్మ, గండ్రోతు అంజలి, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆలయంలో శివ పురాణం



శివపురాణం వివరిస్తున్న కృష్ణబాబు శర్మ

నిడదవోలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో వేంచేసిన బాలాత్రిపుర సుందరి సహిత సోమేశ్వర స్వామి పంచాయతన క్షేత్రంలో జరుగుతున్న దివ్య కల్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం స్వామి, అమ్మవార్లకు రుద్రాభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం ఆధ్యాత్మికవేత్త పొన్నా కృష్ణబాబు శర్మచే శివపురాణం నిర్వహించారు.

అన్నసమారాధన

నిడదవోలు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి)లో గురువారం జామియా మసీద్ ఆధ్వర్యంలో రోగులకు, వారి సహాయకులకు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫయాజ్, ముతవల్లి ఎస్‌కే అబ్దుల్ అజీజ్ బాషా, సయ్యద్ రోషన్, మసీదు కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

తాడిపూడి ఉప సర్పంచ్‌గా తమ్మారావు ఏకగ్రీవం

తాళ్లపూడి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తాడిపూడి గ్రామ ఉప సర్పంచ్‌గా 10వ వార్డు మెంబర్ పిట్టా తమ్మారావు ఏకగ్రీవంగా గురువారం ఎన్నిక య్యారు. ఎన్నికల్లో ముందుగా జరిగిన ఒప్పందం ప్రకారం బీసీ వర్గానికి, ఎస్సీ వర్గానికి చెరో రెండున్నర సంవత్సరాలు చేయాలన్నది నిర్ణయం. దీనిలో భాగంగా గురువారం రిటర్నింగ్ ఆఫీసర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తిచేశారు. దీంతో ఆర్వో నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ నామా గోపాలం, కార్యదర్శి భీమేశ్వరరావు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురంలో..

గోపాలపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఖాళీ ఏర్పడిన ఉపసర్పంచ్ పదవులకు గురువారం ఎన్నిక నిర్వహించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వీఎస్ఎస్ సింహాద్రిరావు, కొవ్వూరుపాడు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసరావు, వెంకటాయపాలెం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గోపాలపురంలో 16 వార్డు సభ్యులకు గాను 14 మంది వార్డుసభ్యులు ఎన్నికకు హాజరయ్యారు. అయితే ఏడోవార్డుకు చెందిన వింతాఅమర్ ప్రసాద్‌రెడ్డిని సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే వెంకటాయపాలెం గ్రామ పంచాయతీలో 12 వార్డు సభ్యులకు గాను ఆరుగురు సభ్యులు హాజరయ్యారు. సర్పంచ్ ఓటుతో కలిపి మొత్తం ఏడుగురు సభ్యులు రెండవ వార్డుకు చెందిన వడ్లమూడి రాజేంద్ర ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొవ్వూరుపాడు పంచాయతీలో 10 మందికి గాను తొమ్మిది మంది సభ్యులు హాజరై జీ.నాగమణిని ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్నికల ఆర్వోలు ధృవీకరణ పత్రాలు అందజేశారు.

ఎమ్మెల్యే పీఏగా లక్‌పతి

గోపాలపురం, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు వ్యక్తిగత కార్యదర్శిగా జీ.లక్‌పతిని ప్రభుత్వం నియమించింది. ఎన్నికలు జరిగి దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికీ ఇంతవరకు పీఏ లేడు. అయితే ప్రభుత్వ ప్రత్యేక అనుమతితో గెజిటెడ్ ర్యాంకు హోదాలో ఉన్న ఉద్యానవన శాఖాధికారి లక్‌పతిని వ్యక్తిగత కార్యదర్శిగా నియమితులయ్యారు.

కోఆప్షన్ సభ్యుడిగా షేక్ వజీరుద్దీన్

పెరవలి, మార్చి27(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడిగా షేక్ వజీరుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో కోఆప్షన్ సభ్యుడుగా ఎన్నికైన షేక్‌ఇస్మాయేల్ గతేడాది మరణించారు. ఆయన స్థానంలో ఆయన తండ్రి షేక్ వజీరుద్దీన్‌ను మండల పరిషత్‌లోని వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీల ఎంపీటీసీలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ, వీరమల్లు సత్యనారాయణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అభినందించారు.

అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ఊరేగింపు



చాగల్లులో ట్రాక్టర్‌పై అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

చాగల్లు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): ఊనగట్ల సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీపుంతలో మునలమ్మ కనకమహాలక్ష్మి విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవం గురువారం వేడుకగా జరిగింది. నూతనఆలయ ప్రారంభం, విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు ఈనెల 31న ప్రారంభమై, వచ్చేనెల 3వ తేదీ వరకు జరుగుతాయి. ఈ సందర్భంగా అమ్మవారిని చాగల్లులో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

నల్లజర్ల, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని మాదిగ రక్షణ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కండెల్లి శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం నల్లజర్లలో పాస్టర్ ప్రవీణ్, పోతవరంలో శిశువు మృతిపై సంతాపం వ్యక్తం చేసి నిరసన తెలిపారు. ఈయనతోపాటు ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు,మర్రి రమేష్, ఇజ్రాయేలు, ఏసురాజు, సిద్ధు మాదిగ, అనిల్, తదితరులు ఉన్నారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి

తాళ్లపూడి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో భూములు కలిగిన రైతులంతా తమ భూములు కలిగిన గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో ఈనెల 31వ తేదీలోపు నమోదు చేయించుకోవాలని, ప్రతి రైతూ తమ పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో రుచిత తెలిపారు.

పాస్టర్ల శాంతి ర్యాలీ

నల్లజర్ల, మార్చి27 (ఆంధ్యజ్యోతి): పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా నల్లజర్ల మండల పాస్టర్స్ అసోషియేషన్ సభ్యులు గురువారం నల్లజర్లలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి చెక్‌పోస్టు వరకు జరిగింది. మండల పాస్టర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు పి.రాజ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు మరపట్ల జ్యోతి, శ్యాంబాబు, కార్యదర్శి సీహెచ్ సురేష్‌,కోశాధికారి టీ.ఎజ్రా, జిల్లా నాయకులు ప్రసాద్,మందపాటి రాజేష్, సియోన్‌కుమార్, రాజేష్‌కుమార్, ఏసురాజు పాల్గొన్నారు.

ఇసుక లారీ సీజ్

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): బిల్లులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న లారీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్టు టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ ఏ. ప్రసాద్ తెలిపారు. వాడపల్లి ఇసుకర్యాంపు నుంచి కొవ్వూరు వైపు పది టన్నుల ఇసుకను లోడ్ చేసుకుని ఎటువంటి బిల్లులు లేకుండా వెళుతుండడంతో గురువారం సాయంత్రం కొవ్వూరు ఎరినమ్మ ఘాట్ సమీపంలో టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ ప్రసాద్ బృందం పట్టుకుంది.

'సొసైటీ రైతులకు మరిన్ని రుణాలు'



సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి ఉషారాణి

దేవరపల్లి, మార్చి27 (ఆంధ్రజ్యోతి): సొసైటీ రైతులకు మరిన్ని రాయితీలతో సహకార రుణాలు అందిస్తామని దేవరపల్లి సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కే.ఉషారాణి పేర్కొన్నారు. గురువారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సొసైటీ మహాజనసభను సీఈఓ కే.శ్రీనివాస్ శర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీని ఇప్పటికే కంప్యూటీకరణ చేశామన్నారు. సొసైటీ ఏర్పడి వచ్చే ఏడాది మార్చి నాటికి 100 సంవత్సరాలు పూర్త వుతుందన్నారు. అందువల్ల సొసైటీ ద్వారా స్వల్ప, దీర్ఘకాలిక రుణాలు అందించటం జరుగుతుం దన్నారు. సీఈఓ శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ సంఘ సభ్యులు 1210 మంది, రుణం పొందిన సభ్యులు 890 మంది, సొసైటీ ద్వారా వివిధ రుణాలు రూ.14 కోట్ల 20 లక్షల 36 వేల 924 అన్నారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్, కరుటూరి శ్రీనివాస్, రైతులు ఉండవల్లి కృష్ణారావు, యాగంటి సుబ్రహ్మణ్యం, కొండపల్లి దొరయ్య, కవల బాబూరావు, సొసైటీ ఉద్యోగులు గుడ్ల వెంకటేశ్వరరావు, పసుపులేటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

హీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు



కొవ్వూరులో కేక్ కట్ చేస్తున్న చిరంజీవి అభిమానులు

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి) : గ్లోబల్ స్టార్ కొణిదల రామ్‌చరణ్ పుట్టినరోజు వేడుకలను కొవ్వూరు పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. యువరాజ్ మాల్‌లో చిరంజీవి యువత నాయకులు గంటా చిరంజీవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గంటా చిరంజీవి, కొత్తపేట రాజా, కళ్ళేపల్లి శ్రీను, ఆవుల వాసు, కర్రి యేసు, చిట్టూరి త్రినాధ్, జనపరెడ్డి వీరబాబు, దావాల మహేష్, సతీష్, తీజ, అత్తిలి దుర్గేష్, కిషోర్ పాల్గొన్నారు.

దేవరపల్లి: తండ్రికి తగ్గ తనయుడు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ అని గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి సువర్ణరాజు అన్నారు. గొల్లగూడెంలోని భారతి దివ్యాంగుల, వృద్ధాశ్రమంలో గురువారం రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌలూరి సత్తిబాబు, జిల్లా చిరంజీవి యూత్ అసోసియేషన్ కార్యదర్శి రుద్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు స్వీట్లు, పండ్లు అందజేశారు. జనసేన, బీజేపీ, రామ్‌చరణ్ అభిమానులు సీహెచ్ బాపిరాజు, రాజేంద్ర, పోసిన గణపతి, సనారి చిట్టిబాబు, పసుపులేటి శివనాగప్రసాద్, కంబాల సత్తిబాబు, మహిళలు, వీరమహిళలు సీతారత్న సూర్యకుమారి, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.



గొల్లగూడెంలో కేకు కట్ చేస్తున్న అభిమానులు, జనసేన నాయకులు

ఎన్యుమరేటర్లకు శిక్షణ

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): వెలుగు ఎన్యుమరేటర్లకు స్వయం సహాయక సంఘాల వార్షిక రుణ, జీవనోపాధి ప్రణాళికల తయారీపై శిక్షణ అందజేసినట్టు వెలుగు ఏపీఎం కె. విజయనిర్మల తెలిపారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం 2025-26 సంవత్సరానికి స్వయం సహాయక సంఘాలకు వార్షిక రుణ, జీవనోపాధి ప్రణాళికల తయారీపై ఐదు రోజుల శిక్షణ ప్రారంభించారు. వాడపల్లి నుంచి 50 మంది ఎన్యుమరేటర్లు, సీసీలు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై వేంకటేశ్వరస్వామి

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బసివిరెడ్డిపేటలో వేంచేసియున్న శ్రీరాజ్యలక్ష్మీ గోదా సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఆలయ అర్చకులు గొడవర్తి వేణుగోపాలచార్యులు పర్యవేక్షణలో సుప్రభాత సేవ, ఆరాధన, బాలబోగ నివేదన, తీర్థగోష్ఠి చతుస్థానార్చనలు, నిత్యహోమము, లక్ష్మీనారాయణ ఇష్టి, సదస్య ఉత్సవము, మహా నివేదన, తీర్థప్రసాద వితరణ చేశారు. రాత్రి ఆలయ కమిటీ చైర్మన్ దేవగుప్తాపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగింది.

స్టీల్ పల్లకీ బహూకరణ

దేవరపల్లి, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయానికి ఇదే గ్రామానికి చెందిన దాత కొండక వీరభద్రరావు (లక్ష్మణ్), వెంకటశ్యామల దంపతులు రూ. 40 వేలు విలువ చేసే స్టీల్‌పల్లకీని గురువారం ఆలయానికి బహూకరించారు. దీన్ని ఆలయ కమిటీ సభ్యులు గుడ్ల వెంకటేశ్వరరావు, దాపర్తి కాశీ విశ్వనాథం, అర్చకులు అగ్నిహోత్రం సత్యనారాయణ ఆచార్యులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు ఉప్పనాపల్లి సత్యనారాయణ, మం డపాక సుబ్రహ్మణ్యం, దాపర్తి సత్యదొర, దాతల కుమారులు కొండక శ్రీతేజశ్వసాయి, కొండక జశ్వంత్‌సింగ కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ ఆపరేషన్‌కు స్పందించిన తెలంగాణ మంత్రి

నల్లజర్ల, మార్చి 27(ఆంధ్రజ్యోతి): అనంతపల్లికి చెందిన మహిళకు కిడ్నీ ఆపరేషన్ కోసం హైదారాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద చేసేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, తెలంగాణ ప్రభుత్వం అనుమతి కోసం గురువారం ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనరసింహంను గోపాలపురం నియోజకవర్గ జనసేన నాయకులు రుద్ర శ్రీనివాస్, ఉన్నమట్ల రమేష్ కలిశారు. దీంతో మంత్రి ఆదేశాల మేరకు అక్కడ ఆపరేషన్ చేసేందుకు అనుమతి లభించినట్టు జనసేన నేతలు పేర్కొన్నారు.

దొమ్మేరులో దారుణ హత్య

● మృతుడి కుడిచేతి వేళ్ల గుత్తి మాయం ● 7 చోట్ల కత్తితో నరికేసిన వైనం

●పోలీసులకు చిక్కని ఆయుధం ● సీసీ పుటేజీ..సెల్‌ఫోన్ ఆధారంగా దర్యాప్తు

కొవ్వూరు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): దొమ్మేరులో అతి కిరాతకంగా జరిగిన హత్య సంచలనంగా మారింది. ఇదే గ్రామానికి చెందిన పెండ్యాల ప్రభాకరరావు (47) గత కొంతకాలంగా కొవ్వూరు పట్టణంలో నివాసం ఉంటున్నాడు. గతంలో పెరల్స్ ఏజెంట్‌గా పనిచేసేవాడు..అది మూసేయడంతో గత ఆరేళ్లుగా వెస్టేజ్ ఆయుర్వేద ప్రొడక్ట్స్ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. ఇంటి వద్దే స్టాక్ పాయింట్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 26వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మృతుడు దొమ్మేరు శివారు డ్రాగన్ ఫ్రూట్ తోటల్లో అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. తల వెనుక, మెడపై, కుడి చేతిపై కత్తితో సుమారు 7 చోట్ల నరికి హత్య చేశారు. అంతేకాకుండా కుడి చేతి మణికట్టు వద్ద కత్తితో నరికివేసి చేతివేళ్ల గుత్తిని మాయం చేశారు. మండంలోని దొమ్మేరు సంతమార్కెట్ నుంచి నందమూరు వెళ్లే రోడ్‌లో ఎన్‌హెచ్ బైపాస్ అండర్ పాస్ సమీపంలోని నీరుకొండ శేషగిరిరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్స్ తోటలో ప్రభాకరరావు మృతదేహాన్ని గురువారం ఉదయం గుర్తించిన రైతు పోలీసులకు సమాచారం అందించారు. కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్, పట్టణ సీఐ పి.విశ్వం, ఎస్‌ఐ కె.జగన్మోహనరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. క్లూస్‌టీమ్, డాగ్ స్క్వాడ్‌లను రప్పించి ఆధారాలను సేకరించారు. డాగ్‌లు పరిసర పంటల పొలాల్లో తిరుగుతూ స్పీడ్ హైవే అండర్‌పాస్ వరకు వెళ్లి వెనక్కి వచ్చేశాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీసీ కెమెరా పుటేజీ, సెల్‌ఫోన్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.కత్తితో దాడి జరిగే సమయంలో చేయి అడ్డుపెట్టాడా లేక కావాలనే చేతి గుత్తిని తీసుకువెళ్లారా అనే విషయమై పోలీసులు విచారణ చేస్తున్నారు. హత్య జరిగిన పరిసర ప్రాంతాల్లో చేతివేళ్లు, హత్యకు ఉపయోగించిన ఆయుధాల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. హత్యకు వివాహేతర సంబంధమా లేకా మరే ఇతర కారణమైనా ఉందా అని వివిధ కోణాల్లో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉన్నాయి.ఈ విషయం కుటుంబీకులకు తెలియడంతో కన్నీటి పర్యంతమయ్యారు. మృతుడికి భార్య అనంతలక్ష్మి, కుమార్తె శ్రీవల్లీ ఉన్నారు. ఇటీవలే కుమార్తెకు వివాహమైంది. ఉగాది పండుగను పురస్కరించుకుని అల్లుడు తారక్‌రెడ్డి గురువారం ఉదయం ఇంటికి వచ్చాడు. విషయం తెలియడంతో సంఘటనా స్థలానికి చేరుకుని బంధువులకు సమాచారం అందజేశారు. మృతుడి ఒంటిపై బంగారు గొలుసు, బంగారు కడియం, చేతికి బంగారు ఉంగరాలు 4 ఉండేవని ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రభాకరరావుకు ఎవరో ఫోన్ చేసి బయటకు రప్పించారని, 8-30 గంటల నుంచి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుందని కుటుంబీకులు తెలుపుతున్నారు.భార్య పెండ్యాల అనంతలక్ష్మి ఫిర్యాదు మేరకు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు.హత్య జరిగిన సంఘటనా స్థలాన్ని అడిషనల్ ఎస్పీ ఏవీవీ సుబ్బరాజు పరిశీలించి సూచనలు చేశారు. కేసు దర్యాప్తులో రూరల్ సీఐ కె.విజయ్‌బాబు, దేవరపల్లి సీఐ డి.నాగేశ్వరనాయక్, కొవ్వూరు పట్టణ, మండలం, దేవరపల్లి ఎస్‌ఐలు, తదితరులు పాల్గొన్నారు.

●ఆర్‌డీవో కార్యాలయానికి అని చెప్పి వెళ్లి..



మృతుడు పెండ్యాల ప్రభాకరరావు

మృతుడు ఆర్‌డీవో కార్యాలయం వద్దకు వెళుతున్నానని చెప్పినట్టు కుటుంబీకులు చెబుతున్నారు. అయితే రాత్రి దొమ్మేరు తోటల వద్దకు ఎందుకు వెళ్లారనేది అనుమానాస్పదంగా మారింది. మృతుడి యాక్టివా కూడా రోడ్డు పక్కగా పార్క్ చేసి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. మృతుడిపై సంఘటనా స్థలంలోనే దాడి చేసినట్టు పోలీసులు గుర్తించారు. డాగ్ స్క్వాడ్ కూడా ఎక్స్‌ప్రెస్ హైవే వరకూ వెళ్లడంతో హత్యకు పాల్పడినవారు అటుగా పారిపోయి ఉంటారని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి ఎనిమిది గంటల సమ యంలో మృతుడికి చివరగా ఫోన్ చేసింది ఎవరనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు.



ఆంధ్రజ్యోతి కార్ అండ్ బైక్ రేస్ డ్రాలో లక్కీ కూపన్లను కలుపుతున్న దృశ్యం

అక్షర..లక్షలు!

ఆంధ్రజ్యోతి పాఠకాభిమానం.. యూనిట్ ఆఫీస్‌లో ఉమ్మడి జిల్లా లక్కీడ్రా

మూడు ప్రధాన బహుమతులతోపాటు 103 మందికి గిఫ్టుల నజరానా







ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి బీఎం, ఎడిటోరియల్, యాడ్స్, సర్క్యులేషన్ ఉద్యోగులు, ఏజెంట్లు

తెలుగు భాష పరిరక్షణలో ఆంధ్రజ్యోతి కృషి అభినందనీయం

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్

దివాన్‌చెరువు, మార్చి 27 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాష అభివృద్ధికి ఆంధ్రజ్యోతి చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా దివాన్‌చెరువులోని యూనిట్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆంధ్రజ్యోతి లక్కీడ్రాకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 'నా ఐపీఎస్ ప్రిపరేషన్‌లో కూడా ఆంధ్రజ్యోతి పత్రిక చదవడం ఎంతో ఉపకరించిందన్నారు. పాఠకులకు లక్కీడ్రా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ వారధిగా నిలుస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఆంధ్రజ్యోతి లక్కీడ్రా నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. ఎడిషన్ ఇన్‌చార్జి బీహెచ్‌వీ మంగేష్ మాట్లాడుతూ పాఠకులకు, పత్రికకు ఉన్నఅనుబంధాన్ని గుర్తుచేస్తూ లక్కీడ్రా ఉద్దేశాన్ని వివరించారు. అనంతరం లక్కీడ్రా ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఎస్పీ నరసింహకిషోర్, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బీఎం శ్రీనివాసరావు విజేతలను ప్రకటించారు. ఈ లక్కీడ్రాలో మొదటి బహుమతిగా మోటార్ సైకిల్, రెండో బహుమతిగా ఫ్రిజ్, మూడో బహుమతిగా టీవీ, ఇవి కాకుండా రూ.2 వేలు విలువ చేసే వంద గృహోపకరణ బహుమతుల విజేతలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, యాడ్స్ మేనేజర్ పీవీ కృష్ణారావు, ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎన్ఎస్ఎస్ సత్యనారాయణ, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ రాజబాబు, స్టాఫ్ రిపోర్టర్ పి.రమేష్ నాగేంద్ర, ఆంధ్రజ్యోతి ఉద్యోగులు, పాఠకులు పాల్గొన్నారు.

100 కన్సొలేషన్ బహుమతుల విజేతలు వీరే..

1. ఏడిద భరతుడు, రాజమండ్రి
2. టి.సత్యవతి, రాజవొమ్మంగి
3. ఈతకోట నాగరాజు, మండపేట
4. బేహర వెంకటసుబ్బారావు, హుకుంపేట
5. ఆర్.ఎమ్.వి వెంకటరమణ, చీడిగ
6. గ్రంథి సత్యశ్రీ, రాజోలు
7. భాగ్య ఫ్యాబ్రిక్స్, కాకినాడ
8. ఎండీ ఖైరున్నసాబేగం, ఐ.పోలవరం
9. బి.సత్యవతి, రాజమండ్రి
10. కముజ సుబ్రహ్మణ్యం, చినకొత్తలంక
11. చెరుకూరి సాయిలక్ష్మిసూర్యకుమారి, గొల్లవిల్లి
12. జె.గణేష్, పెద్దాపురం
13. చుండ్రు వీవీ సత్యనారాయణ, రంగంపేట
14. సుంకర వెంకటరామమోహన్‌రావు, గేదెల్లంక
15. గేదెల శ్రీనివాస్, కపిలేశ్వరపురం
16. భూమా రామారావు, దూబచర్ల
17. వాసురెడ్డి కోటేశ్వరరావు, బొమ్మూరు
18. కల్వకోలను త్రినాధస్వామి, పెదగాడవల్లి
19. కల్లూరి సత్యప్రసాద్, కాకినాడ
20. జల మదన్‌మోహన్, రాజమండ్రి
21. తోట సత్యమూర్తి, కాకినాడ
22. గుబ్బల కీర్తిశ్రీ, రాజోలు
23. మానేపల్లి అబ్బాయిగిరి, కామనగరువు
24. కొర్రకోటి రిషిశ్రీచరణ్, అమలాపురం
25. వల్లూరి పీటర్, సామర్లకోట
26. డెక్క మానస, పెద్దాపురం
27. ఎం.కిషోర్, గోవిందపురం
28. ఎస్.సత్యనారాయణరెడ్డి, అనపర్తి
29. టి.లక్ష్మణరావు, కాకినాడ
30. కింతాడి జగన్నాథం, వాడపాలెం
31. నామాల అరుణకుమారి, రాజమండ్రి
32. జీడిగుంట సూర్యకుమారి, పెద్దాపురం
33. విజ్జర లక్ష్మీరత్నకుమారి, గోకవరం
34. గుణ్ణం శ్రీహరిరావు, రామచంద్రరావు
35. కె.సతీష్‌కుమార్, మండపేట
36. బొక్కా వెంకటేశ్వరరావు, సామర్లకోట
37. జట్ల నాగేశ్వరరావు, రావులపాలెం
38. కె.వి.రాఘవరావు, రాజమండ్రి
39. ఎ.ఎన్.ఎస్.మూర్తి, లూటుకుర్రు
40. లొల్ల విశ్వమోహన్‌రావు, రాజమండ్రి
41. నడిపల్లి సంధ్యరాణి, కోటపాడు
42. ముక్కవిల్లి కృష్ణ ప్రసాద్, కొవ్వూరు
43. కొయలమూడి సత్యదేవరాయ, నిడదవోలు
44. జి.వి.ఎస్.శర్మ, భట్నవిల్లి
45. జాలిం రాముడు, జార్జిపేట
46. తేలుకుంట జగన్నాధరావు, పోతవరం
47. లింగాల శ్రీరామచంద్రమూర్తి, కాకినాడ
48. కాకర్ల లక్ష్మీనారాయణ, వేట్లపాలెం
49. కె.నాగేశ్వరరావు, కాకినాడ
50. మద్దిపాటి సత్యనారాయణ, రంగంపేట
51. పెనుమళ్ళ సత్యవతి, కొత్తపేట
52. కముజు వెంకటస్వామి, కాత్రేనికోన
53. గంధవరపు శ్రీనివాసరావు, వాకలపూడి
54. జి.ఎన్.వి. సుబ్రహ్మణ్యం, రాజోలు
55. నందిక కనకరెడ్డి, కాకినాడ
56. పోతాబత్తుల శ్రీనివాసరావు, రాజమండ్రి
57. జి.మణికంఠ, రాజమండ్రి
58. కారింపూడి కృష్ణమోహన్‌రావు, ధవళేశ్వరం
59. కడి సూర్యప్రకాశ్‌రావు, విలసవిల్లి
60. గార్లపాటి గోపాలకృష్ణమూర్తి, ర్యాలి
61. కుర్రా శ్రీనివాసరావు, ఎం.చామవరం
62. దాట్ల దేవదానంరాజు, యానాం
63. తాడి రామకృష్ణ(బుజ్జి), మలికిపురం
64. కారుమూరి చిరంజీవి, యండగండి
65. టి.వేదంత వీరసాయి, పాలచర్ల
66. గెల్లి సూర్యనారాయణమూర్తి, రాజోలు
67. వంతల చిన్నారావు, అడ్డతీగల
68. పప్పుల మోక్షిత శ్రీనంద, బిక్కవోలు
69. ఆలపాటి రాజయోగం, రాజాంపాలెం
70. పుల్లి మధులత, నల్లజర్ల
71. తోరాటి చిరంజీవి చలపతిరావు, సంధిపూడి
72. కూచిమంచి నాగేంద్రప్రసాద్, అమలాపురం
73. కాద శ్రీరామకృష్ణ, తాటిపర్తి
74. పి.త్రినాథులు, అమలాపురం
75. పలుకూరి శ్రీరామ్, ధర్మవరం
76. జుత్తుక సాయి మౌనిక, ఇంద్రపాలెం
77. దాపర్తి రాంబాబు, చాగల్లు
78. ఆకోజు సురేష్‌బాబు, చింతూరు
79. బలుసు సత్యనారాయణమూర్తి, కాకినాడ
80. ఆరుమిల్లి రామన్న, శివకోటి
81. బండి లక్ష్మి, కొండెవరం
82. ఏడిద సత్యనారాయణ, పిఠాపురం
83. ఏలూరి సాయి జగన్నాథశ్రీ, యానాం
84. బుద్ధరాజు సుబ్బరాజు, జగ్గంపేట
85. కరుటూరి సత్యనారాయణ, తాళ్లపాలెం
86. జి.ఆర్.ముత్తవల్లి, రాజమండ్రి
87. గుద్దాటి శ్రీహర్ష, ముమ్మిడివరం
88. గడా చిట్టి సూర్యం, చిన్నాయిగూడెం
89. గుత్తుల విజయలక్ష్మి, వేమగిరి
90. చెక్కా పాన్విత్, చొప్పెళ్ల
91. చప్పిడి స్వామి బాలరాజు, వేట్లపాలెం
92. కటికదల గంగరాజు, సోమేశ్వరం
93. పినపోతుల వెంకటనాగదేవి, అచ్యుతపురం
94. కె.సాహితీరమ్య, పెద్దాపురం
95. మోటేపల్లి శివరామమూర్తి, గోనాడ
96. కె.మహేష్‌బాబు, తాళ్లరేవు
97. పొట్లకాయల బంగారం, పిఠాపురం
98. దేవవరపు సాయిబాబు, చింతూరు
99. పెద్దింటి కళ్యాణి, ఓడలరేవు
100. యగ్నేష్ వడ్డి, తాటిపాక